జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 06 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 362 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:31 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కెనడాపై 25 శాతం సుంకం విధించిన ట్రంప్

### స్టార్ లింక్ తో కెనడా డీల్ రద్దు

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మిత్రుడు, శత్రువు అనే తేడా లేకుండా ట్రంప్ అందరిపై భారీ సుంకాలు విధిస్తున్నారు. తమ పొరుగు దేశం కెనడాపై కూడా 25 శాతం సుంకం విధించారు.

మిగతా1 2లో..

## గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను మ్మొద్దు

### పోలీసులకు టీజీపీఎస్సీ అధికారులు ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను టీజీపీఎస్సీ ఖండించింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని టీజీపీఎస్సీ ఫిర్యాదు చేసింది. తప్పుడు వార్తలపై పోలీసులకు టీజీపీఎస్సీ అధికారులు ఫిర్యాదు

మిగతా 2లో..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బీజేపీ



కరీంనగర్,మార్చి5(ప్రజాజ్యోతి): తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి

మిగతా 2లో..

# విభేదాలు గేటు దాటొద్దు

## అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

### నటనలు మాని పార్టీకోసం నిజంగానే పనిచేయండి

### కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు. బాధ్యతలు తీసుకున్న రోజే భుజానికి ఓ క్లాత్ బ్యాగ్ తగిలించుకుని , ట్రైన్ లో సాధారణ ప్రయాణికురాలిగా హైదరాబాద్ కు రైల్వే స్టేషన్ లో దిగిపోయారు మీనాక్షి.టిపిసిసి అధ్యక్షుడు సైతం ఆమె ఎంట్రీ చూసి అవ్వాక్కైయ్యారు. అంతేకాదు నా బ్యాగ్ ఎవరూ మొయొద్దు, మీ ఆత్మగౌరవం తగ్గించుకోవద్దు అన్న ఏకైక కాంగ్రెస్ నాయకురాలు .ఈ తరం రాజకీయాల్లో100కు 100శాతం స్వచ్ఛమైన మచ్చలేని నేత మీనాక్షి నాటరాజన్. చూడ్డానికి ఇంత సింపుల్ గా కనిపిస్తున్న..నటరాజన్ పొలిటికల్ ట్రాక్ రికార్డ్ చూస్తే మతిపోవాల్సిందే.. మధ్య ప్రదేశ్ ఉజ్జయినీలోని బిర్లా గ్రామ్ నడ్డాలో పుట్టిన నటరాజన్.. %చీూఖ×% కార్యకర్తగా కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇచ్చి, %చీూఖ×% అధ్యక్షురాలు, మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస అధ్యక్షురాలు, బిజెపి బాహుబలి లక్ష్మీనారాయణ పాండేను ఓడించిన ఎంపీగా రికార్ట్.. ఇలా చెప్పుకుంటూ పోతే తె లం గా ణ అసెంబ్లీ

మిగతా 2లో..

పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు.





# సీఎంను కలిసిన సీపీఐ బృందం

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది తప్పితే ఆయా పార్టీలు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబించవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూలంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

# కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా?

- నవోదయ పాఠశాలలు తెస్తే పట్టించుకోరా?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి

నిజామాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 12లో..



# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

- చురుకుగా సహాయక చర్యలు
- కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



నల్లగొండ,మార్చి5(ప్రజాజ్యోతి): నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామల మవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని,

మిగతా 2లో..

# కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని

## బీఆర్ఎస్ చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం

- బీఆర్ఎస్‌పై కక్షను రైతులను మీద చూపించొద్దు
- కాంగ్రెస్ నాయకులు కళ్లున్న కబోదులు
- నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫోజులు
- కాంగ్రెస్‌కు చేతకాని తనంతో రైతులకు నీటి కష్టాలు
- కృష్ణా జలాలను కాపాడుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం
- సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు
- మిగులు జలాలపై కేంద్రానికి లేఖ రాయండి
- చంద్రబాబుకు హరీష్ రావు సవాల్

సిద్దిపేట,మార్చి5(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ చేసిన మంచిపనులను కాంగ్రెస్ పార్టీ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా చెరపేసే ప్రయత్నాలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు.

మిగతా 2లో..



## ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం

### రంగనాయకసాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం

సిద్దిపేట,మార్చి5(ప్రజాజ్యోతి): సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల

మిగతా 12లో..

## అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

### కాంగ్రెస్ పార్టీపై మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు..

మిగతా 12లో..

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
- రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
- బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న



హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన

మిగతా 2లో..

## అమెరికాలో మరో తెలుగు విద్యార్థి బలి

### దుండగుడి కాల్పుల్లో మరణించిన ప్రవీణ్

రంగారెడ్డి,మార్చి5(ప్రజాజ్యోతి): ఉన్నత చదువుల కోసం అగ్ర రాజ్యం అమెరికా వెళ్లిన మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. దుండగుడు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఖర్చుల కోసం ఓ స్టార్ హోటల్‌లో



పార్ట్‌టైం జాబ్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ప్రవీణ్ నివాసం ఉండే ఇంటికి సమీపంలోని బీచ్ దగ్గర తాజాగా ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో గాయపడ్డ ప్రవీణ్ అక్కడికక్కడే మరణించారు. ప్రవీణ్ మరణవార్తను అతని స్నేహితులు ఇండియాలోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రవీణ్ మృతితో కేశంపేట మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సంపాదకీయం

## కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగులేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

మొదటిపేజీ తరువాయి..

బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం



కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు. కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమీకి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.

అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

## 1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్

చెన్నై,మార్చి5(ప్రజాజ్యోతి): 1971 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ పక్రియ చేపట్టాలని, రాబోయే 30 ఏళ్లపాటు అదే అమల్లో ఉండాలనితమిళనాడు సిఎం స్టాలిన్ స్పష్టం చేశారు.తమిళనాడులో డీలిమిటేషన్ అంశంపై అఖిలపక్ష సమావేశం కీలక తీర్మానాలను ఆమోదించింది. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేపట్టారు. అఖిలపక్ష సమావేశంలో ప్రస్తుత లోక్‌సభలో ఉన్న 543 సీట్లనే కొనసాగించాలని తీర్మానించారు. దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ వల్ల నష్టపోకుండా ఉండాలని, ఇతర దక్షిణాది రాష్ట్రాలతో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న డీలిమిటేషన్ పక్రియపై గత కొంతకాలంగా దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర నష్టం కలుగుతుందని అభిప్రాయపడ్డాయి. అయితే, బీజేపీ ఈ డీలిమిటేషన్ వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని వాదిస్తోంది. అయితే, డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రధాని నరేంద్ర మోడీ లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని స్టాలిన్ కోరారు. గత 50 ఏళ్లుగా కుటుంబ నియంత్రణను పక్కాగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలకు ఈ నిర్ణయం శిక్షగా మారకూడదని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ తీర్మానాన్ని ప్రధాని మోడీకి పంపడమే కాకుండా, ప్రజల్లో చైతన్యం కలిగించే చర్యలు చేపట్టనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ డీలిమిటేషన్ అంశంపై జరిగిన అఖిలపక్ష సమావేశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లకుండా కేంద్రంతో పోరాటానికి దక్షిణాది నాయకులు సమాయత్తమవుతున్నారు. మొత్తం మీద ఈ డీలిమిటేషన్ అంశం దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం మధ్య తీవ్ర రాజకీయం రేపే అవకాశాలున్నాయి.

## కెనడాపై 25 శాతం సుంకం విధించిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో కెనడా తీవ్రంగా ప్రతిస్పందించింది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్ లింక్ తో ఉన్న 100 మిలియన్ డాలర్ల డీల్ ను రద్దు చేస్తున్నట్టు ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ప్రకటించారు.

తాము ఆర్థికంగా దెబ్బతినేలా చేస్తామంటే చూస్తూ కూర్చోబోమని డగ్ ఫోర్డ్ అన్నారు. ఒంటారియోను ధ్వంసం చేస్తామంటే చూస్తూ కూర్చోనని... చిరునవ్వుతో చేయాల్సిందంతా చేస్తానని చెప్పారు. ఒంటారియాతో స్టార్ లింక్ కు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దుచేయడం పూర్తయిందని తెలిపారు. తమ స్టోర్ల నుంచి అమెరికా ఆల్కహాల్ ను తొలగించాలని యోచిస్తున్నామని చెప్పారు. స్టార్ లింక్ డీల్ కింద తొలుత 15 వేల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు ఇంటర్నెట్ సదుపాయం అందించాల్సి ఉంది. చిరకాల మిత్ర దేశమైన కెనడాపై ట్రంప్ సుంకాలు ఎందుకు విధిస్తున్నారని డగ్ ఫోర్డ్ ప్రశ్నించారు. అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే వెళుతున్నాయని, వారు తమ ఇంధనంపై ఆధారపడి ఉన్నారని, వాళ్లు కూడా నొప్పి అనుభవించాలని అన్నారు. సన్నిహిత మిత్రులు, పొరుగు వారిపై ట్రంప్ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. కెనడాపై సుంకం విధించడం అంటే అమెరికన్లపై పన్ను విధించడం కిందకే వస్తుందని అన్నారు.

## గ్రూప్-1 పోస్టులపై తప్పుడు వార్తలను మ్మొద్దు

మొదటిపేజీ తరువాయి..

చేశారు.అతి త్వరలోనే గ్రూప్-1 ఫలితాలు వెల్లడిస్తామన్న టీజీపీఎస్సీఅతి త్వరలోనే మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని వెల్లడించింది. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్లవారీగా మార్కులు ఉంచుతామని, గ్రూప్- 1 నియామక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని తెలిపింది. ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. అభ్యర్థులు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని టీజీపీఎస్సీ సూచించింది.

# కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని

మొదటిపేజీ తరువాయి..

గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే



ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శించారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూప కల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫొటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆర్ ఏ కారణమని తెలి పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం అని హరీశ్‌రావు అన్నారు. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనబై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు అందించామని తెలిపారు. సీతారామ ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నాడు ప్రతిపక్షంలో ఉండి ఇదే కాంగ్రెస్ నాయకులు విమర్శించారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మీద విషం చిమ్మారని పేర్కొన్నారు. వృథా ప్రాజెక్టు అన్నారని.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారని.. డీపీఆర్ లేదని చెప్పారు. ఒకే ఒక్కసారి మంత్రులు బృందం పర్యటించి, 2024 ఆగస్టు15వ తేదీన మూడు పంపు హౌసులను ఏకకాలం స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. కేసీఆర్ మొక్కవోని దీక్షముందు కాంగ్రెస్ నేతల ఆరోపణలు పటాపంచలు అయిపోయారని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కష్టం, నేడు సగౌరవంగా రైతుల ముంగిట నిలబడిందని.. 60 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడాను సుస్పష్టం చేసిందని చెప్పారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పది లక్షల ఎకరాలకు నీళ్లించే ప్రాజెక్టును ప్రారంభించారంటే దాని వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఓట్లు, సీట్లు, అధికారం శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధే శాశ్వతమని నమ్మే నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. అలా నమ్మి నిర్మించినవే కాళేశ్వరం, సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్టులు అని స్పష్టం చేశారు. మిగులు జలాలే వాడుకుంటున్నామని అంటున్న చంద్రబాబు..దమ్ముంటే తెలంగాణ ప్రాజెక్టులపై అభ్యంతరం లేదని చెప్పాలని ఏపి సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. 'మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే సమ్మక్క సారక్క, సీతమ్మ సాగర్, వార్ధా ప్రాజెక్టు, కాళేశ్వరంలో మూడో ప్రాజెక్టుకి అనుమతులు ఇవ్వమని కేంద్రానికి చెప్పండి. లేఖ రాయండని సవాల్ చేశారు. అప్పుడు మేము మీకు నిజంగా తెలంగాణపై ప్రేమ ఉందని నమ్ముతాం. మీ రెండు కళ్ళ సిద్దాంతం కరెక్ట్ అని చెబుతాం. కేంద్ర బడ్జెట్ లో మీ వాటా మీరు తీసుకున్నారు.. మరి తెలంగాణకి ఎందుకు ఇవ్వలేదని ఎందుకు ప్రశ్నించలేదు. మీకు తెలంగాణపై ప్రేమ లేదు.. మా హక్కుల కోసం ఏనాడు పోరాడలేదు. గోదావరిలో తెలంగాణకి 969 టీఎంసీల నీటిని కేటాయించారు. అవి మమ్మల్ని వాడుకొనివ్వండి.' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. మీరు మాట్లాడుతున్నదానికి మీ చేతలకు సంబంధం లేదని సీఎం చంద్రబాబును హరీష్ రావు విమర్శించారు. వైజాగ్ ఉక్కు పరిశ్రమలాగా మా ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని కాపాడాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చినట్టు పాలమూరు ప్రాజెక్టుకి జాతీయ హోదా అడగాలన్నారు. ఇక్కడ ఉన్న ఎంపీలు పార్లమెంట్లో మౌనం వహిస్తున్నారని.. ఇంత జరుగుతున్న సీఎం రేవంత్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని విమర్శలు గుప్పించారు. 8మంది ఎంపిలున్న బిజెపి మాట్లాడదు..కాంగ్రెస్ ఎంపిలు నిలదీయడం లేదని మండిపడ్డారు.

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

మొదటిపేజీ తరువాయి..

చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చుకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

# విభేదాలు గేటు దాటొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించడం వరకూ నటరాజ్ అంటే పనితోనే , పని మాత్రమే మాట్లడుతుంది. తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, ఇటీవల కాంగ్రెస్ లో గ్రూప్ రాజకీయాలు, బహిరంగ విమర్శలు, పార్టీ పరువు తీసేలా హద్దులు దాటుతున్న నేతల తీరు ఎక్కువైయ్యింది. ఆదిలోనే గమనించి , ఇలా వ్యూహాత్మకంగా నటరాజన్ ను రంగంలోకి దించారు రాహుల్ గాంధీ. అధికారం చేయి దాటకుండా నటరాజన్ అనే బ్రహ్మాస్త్రాన్ని తెలంగాణకు పంపారు. ఆమెకు ఏంపీలు, మంత్రులు ఇలా ఎవరైనా డోంట్ కేర్ ,పార్టీ లైన్ దాటితే నిర్దాక్ష్యణ్యంగా గెంటేస్తామంటున్నారట. బాధ్యతలు తీసుకున్న వెంటనే తీన్ మార్ మల్లన్నపై సస్పెషన్ వేటు. తాజాగా మెదక్ పార్లమెంట్ సమావేశంలో నేతలకు వార్నింగ్. పార్టీలో ఎవరిని విమర్శించాలన్నా అది సమావేశాల్లోనే చెప్పాలని.గొడవలు గాంధీ భవన్ గేటు దాటకూడదని. సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడితే, ఎంపీ అయిన, మంత్రులైనా ఇక ఇంటికే సాగనంపుతానంటూ కరాఖండీగా చెప్పేశారుఇలా నా బ్యాగ్ లు మోసి, నన్ను కాకాపట్టొద్దు అన్న మాటల నుంచి కాకలు తీరిన నేతలను సైతం పార్టీ లైన్ లో పెట్టడం వరకూ ఆమె పనితీరు వేరే లెవల్ అని వినిపిస్తోంది. సొంత పార్టీ నేతలకు చెమటలు పట్టిస్తున్న మీనాక్షి నటరాజన్ స్పీడు చూసిన ప్రతిపక్షనేతలు సైతం వారెవ్వా ఏం లీడర్ భయ్యా అంటున్నారట.



## నిలకడగా గాయని కల్పన ఆరోగ్యం

హైదరాబాద్,మార్చి5(ప్రజాజ్యోతి): ప్రముఖ నేపథ్య గాయని కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని కూకట్‌పల్లి హోలిస్టిక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గాయని కల్పన నిద్రమాత్రలు మింగిందని, ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామన్నారు. ఆమెకు ఇన్ఫెక్షన్ ఉండటం వల్ల ఆక్సిజన్ అందిస్తున్నామని, ప్రస్తుతం సింగర్ కల్పన ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్ చైతన్య తెలిపారు. మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు అపస్మారక స్థితిలో ఉన్న సింగర్ కల్పనను హాస్పిటల్‌కు తీసుకు వచ్చారని డాక్టర్ చైతన్య తెలిపారు. నిద్ర మాత్రలు ఎక్కువ తీసుకు న్నారని చెప్పారు.. మాత్రల డోస్ ఎక్కువ అవ్వడంతో.. స్టమక్ వాష్ చేసామని.. బ్రీతింగ్ సమస్యలకు పరీక్షలు చేసి.. పలమనరి సమస్యకు చికిత్స అందించామని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో 12 గంటలు వెంటిలేటర్ పెట్టామని.. ప్రస్తుతం వెంటిలేటర్ తీసేసామన్నారు. లంగ్ ఇన్ఫెక్షన్ ఉందని.. ఆ సమస్యను క్లియర్ చేస్తామన్నారు. ప్రస్తుతం కల్పన ఆక్సిజన్‌పై ఉన్నారని.. రెండు మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్ చైతన్య తెలిపారు. మరోవైపు సింగర్ కల్పన కేసులో కేపీహెచ్‌బీ పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఆమె నిద్ర మాత్రలు వేసుకున్నారు. దీంతో ఆమె అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. కాగా బుధవారం కల్పన స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు. హైదరాబాదులో సింగింగ్‌తో పాటు లా కూడా చేస్తున్నారు. తన పెద్ద కూతురును హైదరాబాదుకు రావాలని కల్పన కోరారని అయితే తాను హైదరాబాదుకురానని కేరళలోని ఉంటానని చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో మంగళవారం ఇద్దరి మధ్య ఫోన్‌లో వాగ్వాదం జరిగినట్లు తెలియవచ్చింది.

## అమృత మిల్క్ సెంటర్‌పై ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనికి




**మెట్ పల్లి ప్రతినిధి, మార్చి 5, ప్రజా జ్యోతి:** పట్టణం లోని రాజ కళామందిర్ థియేటర్ లేడీస్ గేట్ వద్ద అమృత మిల్క్ సెంటర్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు . కల్తీ నెయ్యి, అన్నిరకాల పచ్చళ్ళు వీటిని తయారు చేయడానికి ఉపయోగిస్తున్న కల్తీ పదార్థాలను సీజ్ చేశారు.మిగత కొన్ని పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనంలో డంపింగ్ యార్డ్ కు తరలించారు. అమృత మిల్క్ సెంటర్ నిర్వాహకుడు అమ్ముతున్న పదార్థాలు ప్రజలు తినడానికి నిరుపయోగమైనయని గుర్తించామన్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న అమృత మిల్క్ సెంటర్ నిర్వాహకుడు పైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు పదార్థాలను ఎక్స్పైరీ గమనించిన తర్వాతనే కొనుగోలు చేయాలని సూచించారు. మరొక్కసారి అమ్మకాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష హెచ్చరించారు.

## గౌరవ అధ్యక్షుడిగా బండి సదానందం నియామకం..



**మందమర్రి, మార్చి 05 (ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణంలోని తాపీ మేస్త్రీ సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. తాపీ మేస్త్రీ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ చెన్నూరు శ్యాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ సేవలను ప్రశంసించారు. ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఇరువురు నేతలు ఆదర్శం అని అన్నారు. ఎమ్మెల్యే ఎంపీ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ పేద కుటుంబాలకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్ తమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా బండి సదానందం మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణల నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని అన్నారు. తాపీ మేస్త్రీల సంక్షేమం కోసం శ్రమిస్తానని హామీ ఇస్తూ కార్మికుల హక్కులు, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న క్రేజీ స్టార్ వేడుకలు..



**మందమర్రి, మార్చి 05 ప్రజాజ్యోతి :** మందమర్రి క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డ్స్ కార్యక్రమం మంగళవారం రాత్రి ఘనంగా జరిగింది. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భేరి ఈశ్వర్, డాక్టర్ దరువు ఎల్లన్న, డాక్టర్ తీన్మార్ రవి, అంజనీపుత్ర డైరెక్టర్ పిల్లి రవి, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, యూట్యూబ్ స్టార్స్ సందీప్ సక్సేనా, రౌడీ రాజేష్, కోటి అమూల్య, మొగిలిపాక స్నేహ, దేవికా రాణి, నీతు క్వీన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా కవి, ఓయూ జేఏసీ నేత డాక్టర్ దరువు ఎల్లన్న మాట్లాడుతూ మందమర్రి నల్ల నేలకు ఒక ప్రత్యేకత ఉన్నదని తెలంగాణలో జరిగిన ప్రతి ఉద్యమానికి కోల్ బెల్ట్ ప్రాంతం అండగా ఉందని అన్నారు. కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్లిన తెలంగాణ ధూమ్ ధామ్ ఇదే గడ్డపై పురుడు పోసుకుందని అన్నారు. తెలంగాణ జానపద కళాకారులు ప్రపంచమే నివ్వెరపోయేలా యూట్యూబ్ రంగాన్ని శాసిస్తున్నారని, సినిమా పాటలతో పోటీపడి రాణిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆయా రంగాల్లో రాణిస్తూ సేవలందిస్తున్న యాభై మందికి క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు వై ఉమా మహేశ్వరరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూమ్ ధామ్ వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, అకాడమీ ప్రధాన కార్యదర్శి నరేష్, అధ్యక్షులు పులిపాక శ్రీనివాస్, బండ శాంకరి, ఉప్పులేటి గోపిక, రేగుంట చంద్రశేఖర్, సీనియర్ కళాకారులు ప్రభాకర్, రాజేశ్వర్, హనుమాండ్ల మధు, రాకం సంతోష్, క్రేజీ విజయ్, ఆసం కళ్యాణ్, ఉప్పులేటి రాజమౌళి, కల్వల శ్రీనివాస్, రమేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## నూతన చాక్ డ్యాం శంకుస్థాపన

• మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరావు

**జైనూర్ మార్చి 05 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండలంలో కోహినూర్ గ్రామ పంచాయతీ వాడిగుడలో బుధవారం రోజున చాక్ డ్యాం శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నరు. ఈ సందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలలో నెలకొన్న సమస్యలన్ని క్రమ క్రమంగా పరిష్కరిస్తామని, అన్నారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అందుతున్నాయని అన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందించడానికి ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, దేవరీ, మరియు మాజీ సర్పంచ్ భూపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్రా శంకర్, యూత్ కాంగ్రెస్ సిర్పూర్ యు మండల అధ్యక్షులు మెస్రం శేకు ఏపీఓ,, టి ఏ తిరుపతి, స్థానిక నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 5, (ప్రజాజ్యోతి) :** ఇంటర్మీడియట్ పరీక్షల తొలిరోజున జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలలో గల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.;పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం, తదితరులు ఉన్నారు.

## మహిళల ఎదుగుదలకు చేయూతను అందించాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 5, (ప్రజాజ్యోతి) :** బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీలతో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 22 నుంచి మార్చి 8 వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలలో విద్యార్థులకు మహిళ విద్య ఆవశ్యకత, మహిళా సాధికారిత, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహనను పెంపొందించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళ సంక్షేమ అధికారులంతా సమాజంలో బాలికలకు, మహిళలకు ఇబ్బందులు కలిగితే వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆడపిల్లలు కుటుంబానికి భారం కాదని, నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. 100, 1098,181, 1930 హెల్ప్ లైన్ నంబర్ల పై బాలికలు, మహిళలు పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలంతా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాలపై మరింత విస్తృత అవగాహన పెంపొందించాలన్నారు. మహిళలందరికీ న్యాయపరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. బాలికలు, మహిళల్లో బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006 గురించి చైతన్యం కలిగించాలన్నారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్, సీనియర్సివిల్ జడ్జి, అధికారులతో కలిసి బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేసి, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ నాగమణి, డీఎంహెచ్ రాజేందర్, ఏఎన్ఎం ఆశాలు, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చీకటిని చీల్చేది చదువు ఒక్కటే





**వాంకిడి, మార్చ్ 05( ప్రజా జ్యోతి) :** వాంకిడి మండలం మనిషి చీకటి జీవితాన్ని చీల్చే సాధనం చదువు ఒక్కటే నని డాక్టర్ అంబేద్కర్ రుజువు చేశారని, మనం కూడా మన పిల్లలను బాగా చదివించాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు.మంగళవారం వాంకిడి మండలంలోని లక్ష్మి నగర్ లో నిర్వహించిన శ్రామినేర్ శిబిరం శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని మన పిల్లలను ఉన్నంత చదువులు చదివి గొప్ప వారిగా తీర్చి దిద్దాలని అన్నారు. అనంతరం మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణానికి చెందిన బౌద్ధ గురు భధాంతే భంతె దమ్మ సారధి మాట్లాడుతూ బుద్ధి మార్గం శాంతితో నడుస్తూ అంబేద్కర్ ఆలోచనలతో ముందుకు పోయినట్లు అయితే ప్రతి మనిషి జీవితం బాగు పడుతుందని అన్నారు.అనంతరం నాగపూర్ పట్టణానికి చెందిన బౌద్ధ గురువులు రాహుల్ బోధి, భంతే నిబ్బాణ్, మండల బౌద్ధ మహా సభ అధ్యక్షులు జయరాం, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, మాట్లాడగా బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్, రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, నాయకులు రోషన్ ఉప్రే, జైపాల్, ముకుంద్ రావు, శివాజీ, కుమార్, రాజేశ్వర్, మహిళ మండలి సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## గిరిజనులకు నిత్యఆవసర సరుకులు పంపిణీ





**జైనూర్ సిర్పూర్ యు మార్చ్ 5 (ప్రజా జ్యోతి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ గారు బుధవారం రోజున సిర్పూర్ యు మండలం రుద్దే కాస గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అసాంఘిక శక్తులకు సహాయం చేయవద్దన్నారు. ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. మీకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. అనంతరం గ్రామస్థులకు నిత్యావసర సరుకులు, పండ్లు, పంపిణీ చేశారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సిఐ రమేష్, సిర్పూర్ యు ఎస్.ఐ రామకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షల సామగ్రి పంపిణీ

చేసిన హ్యూమన్ రైట్స్ సిబ్బంది మరియు గ్రామ పటేల్ మగడే గంగాధర్ పూసమ్ హన్మంతరావు




**జైనుర్ మార్చ్ 05 (ప్రజా జ్యోతి) :** కొముర౦ భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు బుధవారం రోజున పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు అనంతరం మొదటి మెట్టు వేస్తున్న సందర్భంగా విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు అనంతరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఖండారే బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు మంచిగా పరీక్షలు రాసి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు విద్యార్థులు భయపడకుండా దైర్యంగా పరీక్షలు రాయాలి అని విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు వారితో పాటు గ్రామ పెద్దలు పూసమ్ జగన్నాథ్ రావు జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్రం రాము ఆర్గనైజర్ సూదం మండల అద్యక్షుడు నగేష్ సోయం సంపత్ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజన్నా ఆత్రం జగన్నాథ్ రావు ప్రధాన ఉపాధ్యాయులు అరుణ రాజేంద్రప్రసాద్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీడివి శ్రీనివాసరావు ఐపిఎస్



**అసిఫాబాద్ ప్రతినిధి మార్చ్ 05 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారు బుధవారం రోజున ఆసిఫాబాద్ పట్టణం లోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. జిల్లాలోని 19 పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆసిఫాబాద్ సీఐ రవీందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సర్వే సరే.. పారితోషకం సంగతి?



**బోథ్, మార్చ్ 5 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రమేష్ కు బోథ్ మండల పి ఆర్ టి యు శాఖ ఉపాధ్యాయులు సమగ్ర సర్వే పారితోషకం చెల్లించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నాయకులు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పారితోషకం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా నెలలు గడుస్తున్న నేటికీ సర్వే పారితోషకం అందలేదని వాపోయారు. అలాగే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు, ఆర్ టి వి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంగు స్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు, బిక్క గంగయ్య, రవి రాజ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సౌకర్యం కల్పించండి, మా దాహం తీర్చండి

• జిల్లా కలెక్టర్ సార్ • జిల్లా కలెక్టర్ వద్ద నీటి బిందెలతో గిరిజనుల ధర్నా

• టిఏ జిఎస్,కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సీఐటీయూ వ్యకాసా ప్రజా సంఘాలు







**కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి, మార్చ్ 05( ప్రజా జ్యోతి) :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని పాటగూడ గ్రామ పంచాయితీ, కొలంగూడా గ్రామంలో త్రాగునీటి సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, గ్రామంలో సుమారుగా 25 కుటుంబాలు 200 మంది ప్రజలు నివసిస్తున్నారు, ఆ గ్రామంలో బోర్లు ఉన్నప్పటికీ అర్థ రాత్రి మూడు గంటలకు లేచి బోర్ వద్దకి వెళ్లి కొట్టినప్పటికీ ఒక బింద నీళ్లు నిండాలి అంటే గంట సమయం పడుతుంది, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే గారు జిల్లా అదునపు కలెక్టర్ లోకల్ బాడీ దీపక్ తివారి, గ్రామాన్ని దర్శించి త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తామని సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ పరిష్కారం చేయలేదు, గ్రామ ప్రజలు ప్రజాసంఘాల నాయకులు పలు మార్లు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు గిరిజనుల గొంతు తడవలేదు, ప్రజలు త్రాగునీరు సమస్యకు చాలా ఇబ్బందులు పడి ఈరోజు జిల్లా కలెక్టరేట్ ముందు గ్రామ ప్రజలు.మహిళలు చిన్న పిల్లలతో ప్రజా సంఘాల నాయకులు కలి నీటి బిందెలతో సుమారుగా నాలుగు గంటల పాటు ధర్నా చేశారు, జిల్లా కలెక్టర్ రావాలి, సమస్య పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ధర్నా చేశారు, పోలీసులతో తోపులాట కొనసాగిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ మల్లెపూల మధుకర్, మిషన్ భగీరథ డిఇ ఇర్ఫాన్ వచ్చి ప్రతిరోజు గ్రామపంచా యతీ వాటర్ ట్యాంక్ త్రాగునీటిని అందిస్తామని 15 రోజులలో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, అనంతరం ధర్నా విరమించడం జరిగింది, ఐఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెంగ మలాశ్రీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, వ్యకాస జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్,సిఐటియు జిల్లా అధ్యక్షులు జె రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమాచారి, వీటిడిఏ ఉపాధ్యక్షుడు సీడం పగ్గు, పొలం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం జలపతి, గ్రామ పటేల్ ధర్ము ,గ్రామ ప్రజలు మహిళలు యువకులు,విద్యార్థులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**అడ్డాకుల. మార్చి 05 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన కుమ్మరి చంద్రయ్య మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ హైమద్, మహబూబ్ నగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రేమ్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు, మండల యూత్ ప్రెసిడెంట్ శరత్ కుమార్ రెడ్డి, అడ్డాకుల పట్టణ అధ్యక్షులు పరశురాములు, నాయకులు రాములు, శ్రీనివాస్ రెడ్డి, దశరథ రెడ్డి, శేఖర్ రెడ్డి, రమేష్, జగదీష్ చారి, వేగనాద్, మోహన్, రంగారెడ్డి, ఎల్లన్న, శేఖర్ సాగర్, బాబు, దాసరి రాములు, కుమ్మరి రవి, పౌలు, రవి, రామన్న, పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సైకిల్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అడ్డాకుల. మార్చి 05 ( ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం పొన్నకల్, కౌంకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జిఎంఆర్ సేవా సమితి ద్వారా ప్రత్యేకంగా తయారుచేసిన స్టడీ మెటీరియల్ తో పాటు కాలినడకన పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఉచితంగా సైకిల్ లను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడంగల్ నియోజకవర్గంలో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి05:**కొడంగల్ నియోజకవర్గంలో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.బుధవారం కొడంగల్ లోని కడా కార్యాలయంలో నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలపై వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్ లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్ లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు, ఎలక్ట్రిసిటీ,త్రాగు నీరు, భగీరథ మిషన్ పైపు లైన్ లు,పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ల ద్వారా ఇప్పటికే మంజూరైన వివిధ నిర్మాణ పనులు ప్రారంభించిన వాటిని కాంట్రాక్టర్ లతో పాటు జాయింట్ ఇన్స్పెక్షన్ పూర్తి అయిన పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఇ డబ్ల్యూ ఐ డి సి ద్వారా మంజూరరైన బి సి బాయ్స్, డిగ్రీ కళాశాల,బీసీ గురుకుల పాఠశాలలు,జూనియర్ కళాశాల నిర్మాణానికి మొదలు పెట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలనీ అన్నారు.దౌల్తాబాద్ కె జి బి వి, పి ఎచ్ సి, బొంరాస్ పేట మండలాల్లో చేపట్టే పాఠశాల భవనము, అంగన్వాడీ, మహిళా సమాఖ్య బిల్డింగ్,గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులకు టెండర్ లను పూర్తి చేయాలనీ, షాదీఖానా నిర్మాణానికి ప్లాన్ తయారు చేయాలని అధికారులను వారు ఆదేశించారు.ఆర్ అండ్ బి ద్వారా చేపట్టే పనులను వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను త్వరలో మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. దుద్యాల, హకీంపేట్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి,జరుగుతున్న ప్రతి పనికి సంబందించిన ఫోటోలను ప్రతి రోజు గ్రూపులో అప్లోడ్ చేయాలన్నారు. పనులు జరుగుతున్న క్రమం లో ఏవైనా సమస్య లు ఎదురైతే మా దృష్టి కి తీసుకురావాలన్నారు.ముఖ్య%శీ%గా వేసవి కాలం ఉన్నందున త్రాగునీటీ సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కొడంగల్ లో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి బిల్డింగ్ మరియు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, నారాయణ పేట ఆర్డీఓ రామచందర్, పంచాయతి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్,ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ లీలా వతి, ఈడబ్ల్యూఐడిసి ఇఇ వై.వి రాంకుమార్, ఇంజినీరింగ్ విభాగం ఈ ఈ లు, డిఇలు సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అమ్ములపొదలోకి నూతన జాగిలం "లక్కీ"

– నూతన జాగిలం లక్కీ పేలుడు పదార్థాలను కనుగొనడంలో దిట్ట
– జాగిలాల బృందంతో జిల్లా అంతర్గత భద్రత మరింత పటిష్టం
– నూతన జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్‌కి గోల్డ్ మెడల్
ప్రశంస పత్రం అందజేసి అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి05:**9 నెలల పాటు హైదరాబాద్ మొయినాబాద్ నందు కఠోర శిక్షణను పొంది నారాయణపేట జిల్లాకు వచ్చిన నూతన జాగిలం లక్కీ నీ ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నాలుగు రాష్ట్రాలు తెలంగాణ, త్రిపుర, బీహార్, గోవా రాష్ట్రాలకు సంబంధించిన 32 డాగ్స్ పేలుడు పదార్థాలు గుర్తించడంలో పోటీ పడగా అందులో నారాయణపేట జిల్లా డాగ్ లక్కీ కి డాగ్ హాండ్లర్ పిసి భగవంతు కు గోల్డ్ మెడల్ రావడం జరిగింది అని ఆర్ ఐ నరసింహ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతన జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్ బాగవంతులను ఎస్పీ గారు అభినందించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా అంతర్గత భద్రతలో కీలక పాత్ర పోషించనున్న జాగిలాల బృందానికి మరో జాగిలం లక్కీ రావడం అదనపు బలంగా మరియు సంతోషకరం అని తెలిపారు. ఈ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ జాతికి సంబంధించిన జాగిలం, ఈ జాగిలం ముఖ్యంగా పేలుడు పదార్థాలైనా టిఎన్టి, ఆర్డిఎక్స్, పీఈకె, సేఫ్టీ ఫ్యూస్, కార్డెక్స్, అమోనియం నైట్రేట్, జిలటన్ స్టిక్స్, అత్యాధునిక ఆయుధాలైన ఐఈడీలు, బాంబులను కనుగొనడంలో వీటి పనితీరు దిట్ట అని తెలిపారు. డాగ్ కు ఉండడానికి సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రతి రోజూ ఎక్సర్సైజ్, వాటికి కావలసిన డైట్ అందించాలని, జిల్లా పరిధిలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆర్ ఐ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ, డాగ్ స్క్వాడ్ బృందం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పోలీసు జాగిలం లక్కీ, హాండ్లర్ పిసి బగవంత్ పాల్గొన్నారు.

## టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు

– మళ్లీ మొరాయించిన కన్వేరా బెల్ట్ – సొరంగంలో మళ్లీ పనుల్లో జాప్యం
– టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష





**నాగర్ కర్నూల్ మార్చ్ 5( ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎస్ఎల్‌బిసి టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు, మళ్లీ కన్వేరా బెల్టు మొరయించడం ద్వారా పనుల్లో జాప్యం జరుగుతుంది, ఇదిలా ఉండగా బుధవారం %జాదీజ% టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సహాయక బృందాలు కొనసాగిస్తున్న పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనా తో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోనీ శిథిలాలను తొలగించడం జరిగిందని, రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ శిథిలాలను తొలగిస్తూ, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని, ఢీ వాటరింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్ ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు సమన్వయంతో నిరంతరం శ్రమిస్తున్నాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు తోపాటుఢిల్లీ నుండి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ప్రదేశంలో రోబోటిక్ సేవల కొరకు హైదరాబాద్ కు చెందిన ఎన్ వి రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్ ల ద్వారా బురదను తొలగించే పనులు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాల ద్వారా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ లో పల ఉన్న టన్నెల్ బోరింగ్ మిషన్ పై పేరుకుపోయిన మట్టిని తొలగించేందుకు వాటర్ జెట్ ల నుఉపయోగించుకున్నట్లు వాటి పని తీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టు పునరుద్ధరించామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్లు, రెస్క్యూ ఆపరేషన్ లో ఎదుర్కొంటున్న ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదుపాయాలను ముందుకు పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్నో డైరెక్టర్ అయోధ్య ప్రసాద్ తప్లియాల్,, హైదరాబాదు డైరెక్టర్ శైలేంద్ర కుమార్, దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మెకానికల్ ఇంజనీర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాల్ రెడ్డి గెలుపు పీఆర్టియూకి మలుపు!


– నారాయణ పేట జిల్లా అధ్యక్షుడు వై జనార్ధన్ రెడ్డి



**(ప్రజా జ్యోతి) /మార్చ్ నారాయణ పేట జిల్లా** నేడు కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవాలకీ ముఖ్య అతిథిగా నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమల రావులతో కూడిన బృందం %ఖ్రానూ% ముడుమాల, %ఖ్రానూ% గుడెబల్లూర్, %ఖ్రానూ% కృష్ణ, %ఖ్రానూ% కున్సి, %ఖ+దీఎ% కృష్ణ పాఠశాలలోని ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుతూ నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో %ఖ్రా౼ఖ ూ% రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పింగళి శ్రీ పాల్ రెడ్డి గెలవడం మరియు కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండవ స్థానంలో నిలిపిన %ఖ్రా౼ఖ ూ% కార్యకర్తలందరికీ నారాయణ పేట జిల్లా శాఖ పక్షాన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరెన్ని విమర్శలు చేసిన, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి పరిష్కారించే ఏకైక సంఘం పీఆర్టియూ అని ఉపాధ్యాయులందరు ఋజువు చేశారని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా నిలిచి గెలిచిన సంఘం ఒక్క పీఆర్టియూ మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. ఇక ముందు కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో పీఆర్టియూ సంఘం యొక్క నిబద్ధతత అలాగే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవి, నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షప్ప, యం రమేష్, పి శ్రీనివాసులు, షాహీన్, రంగారావు, సంతోషీ, మండల కార్యవర్గ సభ్యులు చంద్ర శేఖర్, కుర్మన్న, శ్రీనివాసులు, మీనా కుమారి, గాయత్రి, కలిమొద్దిన్, అర్జున్, రాజన్న, ఆనంద, ఖాసిం అలీ, నర్సిములు, నాగరాజు,లక్ష్మీ, గోపాల్, షాలిని థెరిసా, పద్మమ్మ, అశోక్, అనిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

– డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు



**నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో నేడు డివైఎఫ్ఐ సభ్యత్వ క్యాంపియన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు యువతి యువకులకు అందిస్తూ ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటిస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అందిస్తామని చెప్పిన పాలకులు నాటి మాటలు నేటి మూటలుగా మాత్రమే మిగులాయని వారు విమర్శించారు నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఉపాధి అవకాశాల కోసం ఉద్యోగ అవకాశాల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ప్రిపేర్ అవుతున్నారు వారిని దృష్టిలో పెట్టుకొని ఉచిత కోచింగ్ సెంటర్ లని ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కురుమూర్తి సాయి రంజిత్ అరవింద్ చందులు పాల్గొన్నారు

## వీడిన హత్య మిస్టరీ..

– క్షణికావేశంలో కొట్టడంతోనే బీహార్ వాసి మృతి
– నిందితుడి రిమాండ్ వివరాలు
వెల్లడించిన డిఎస్‌పి వెంకటేశ్వర్లు

**జడ్చర్ల : మార్చి 5 (ప్రజా జ్యోతి)** గత నెల 25వ తేదీ నాడు న్యూ బస్టాండ్ సమీపంలోని జడ్చర్ల పట్టణంలో బిఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ మొదటి అంతస్తులో బీహార్ కు చెందిన రషీద్ ఖాన్ హత్య మిస్టరీ వీడింది. మెట్లపై నుండి పక్కకు జరుగు అన్న క్రమంలో మాట మాట విరిగి చనికావేశంలో దాడి చేయడంతోనే రషీద్ ఖాన్ మృతి చెందినట్లు డి.ఎస్.పి వెల్లడించారు బుధవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్లో డిఎస్పి వెంకటేశ్వర్లు టౌన్ సిఐ కమలాకర్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా డిఎస్పి ఘటన వివరాలు వెల్లడిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన రషీద్ ఖాన్ గత కొంతకాలంగా జడ్చర్ల పట్టణంలోని కెమికల్ ఫ్యాక్టరీలో కూలిగా పనిచేస్తూ పట్టణంలోని బిఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లోని మొదటి అంతస్తులు తోటి కూలీలతో కలిసి అద్దెకు ఉండేవాడని అదే క్రమంలో వెర్ఫ్చె కంపెనీలో పనిచేస్తున్న హెవీ క్రేన్ నడిపే ఆపరేటర్ హెల్పర్ తో కలిసి కంపెనీలో క్రేన్ రిపేరింగ్ కు వచ్చిన ఉత్తరప్రదేశ్ కు చెందిన వినయ్ కూడా బిఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లోని పై అంతస్తులో రూమ్ లోనే ఉంటున్నాడని ఈ కార్యక్రమంలో 24వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో వినయ్ పూణే వెళ్లడానికి అని రూమ్ నుండి బయటకు వచ్చి మెట్లపై కూర్చొని కాసేపు ఆన్లైన్లో గేమ్ ఆడుకుంటూ కూర్చున్నాడని ఇదే క్రమంలో మృతుడు రషీద్ ఖాన్ మెట్లు ఎక్కే క్రమంలో వినయ్ తో చిన్నపాటి గొడవ జరిగిందని ఈ గొడవ తోనే చనికావేశంలో వినయ్ రషీద్ ఖాన్ గోడకేసి కొట్టడంతో కింద పడిపోయాడని అంతటితో ఆడుకునే విచక్షణ రైతంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడని రషీద్ ఖాన్ మృతి చెందిన విషయం గమనించిన నిందితుడు వినయ్ రషీద్ ఖాన్ మొబైల్ ని తీసుకొని అక్కడి నుండి పూణేకు పారిపోయాడని తెలిపారు ఈ విషయం కంపెనీ వద్దకు ఎవరెవరు పనికొస్తున్నారన్న విషయాన్ని ఆరా తీయగా నిందితుడి వివరాలు తెల్సా అని ఈ కోణంలో విచారించగా వినయ్ రషీద్ ఖాన్ హత్య చేశాడని నిర్ధారణమైన అని ఈ క్రమంలోని బుధవారం హైదరాబాద్లోని ఎం జె జి బి ఎస్ బస్టాండ్ లో హనుమాన్ స్థానంగా తిరుగుతుండడంతో వినయం అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు ఈ కేసు చేదించిన జడ్చర్ల ఎస్సై మల్లేష్ తో పాటు కానిస్టేబుల్ కేస్ చేదించడానికి సహకరించిన పట్టణ సిఐ కమలాకర్ను డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అభినందించారు ఈ ప్రెస్ మీట్ లో డిఎస్పి తో పాటు సిఐ కమలాకర్ ఎస్సైలు మల్లేష్, చంద్రమోహన్, జయప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి05:**నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన బంటు శేఖర్ మరియు జోగులాలప్ప అను ఇద్దరూ వారి యొక్క ట్రాక్టర్లు నెం.%ఞూ% 38 9949, ట్రోలీ నెంబర్ %ఞూ% 38 9970 మరియు %ఞూ% 38 7543 గలవాటియందు నాగంపల్లి వాగు నుండి ఖాజీపూర్ గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మధ్యరాత్రి ఒకటి గంటలకు ఖాజీపూర్ గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని ముద్దుగా ఎసై తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.

## ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

– సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు
– సెక్షన్ 19(1) ప్రకారం అప్పిల్ చేసిన కరువైన సమాచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి05:**నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని మద్దూరు మండల అధ్యక్షుడు వెంకటప్ప ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి నారాయణపేట జిల్లా ఇంచార్జ్ ఎడ్ల కురుమయ్య పాల్గొని ,మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో వివిధ శాఖల వారిగా సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసిన ఎలాంటి స్పందన లేదు అన్నారు.అలాగే సెక్షన్ 19(1) ప్రకారం దరఖాస్తు చేసిన కూడా అడిగిన దరఖాస్తుకు స్పందన కరువైంది.కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్,మండల ప్రధాన కార్యదర్శి మురళి,కార్యదర్శి రాము,సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం



* ట్రైని ఐపీఎస్ మనన్ భట్

**దామెర, మార్చి 5 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరాలంటే ఏకాగ్రతతో చదవాలని దీంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని ట్రైనీ ఐపీఎస్ శ్రీ మనన్ భట్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో దామెరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ జాగృతి దినోత్సవం సందర్భంగా సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం పై నిర్వహించిన అవగాహన సమావేశంలో దామెర పోలీస్ స్టేషన్ లో శిక్షణలో ఉన్న ఐపీఎస్ మనన్ భట్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ట్రైనీ ఐపీఎస్ శ్రీ మనన్ భట్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి, డబ్బులు తస్కరిస్తున్నారని, జాగరూకత తో ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వాడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులు తాము సాధించలేని వాటిని తమ పిల్లలు సాధించాలని కోరికతో ఉంటారని ఆ విధంగా చదివిస్తారన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని పిల్లలు నిలబెట్టాలన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయరాదని సమయం విలువ తెలుసుకొని ప్రతి విద్యార్థి నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు పెద్దవారిని గౌరవించాలని చెడు వ్యసనాల బారిన పడవద్దు అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఇంటర్నెట్ విద్యాపరమైన విషయాలకు మాత్రమే పరిమితం చేయాలన్నారు.

విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై తమ తల్లిదండ్రుల కు పెద్ద వారికి అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు లావాదేవీలు చరవాణి లావాదేవీలు వంటి వాటిపై పూర్తిస్థా యిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రహ దారి భద్రత నియమాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం హెల్మెట్ ను విధిగా ధరించడం వంటి వాటిపై తల్లిదండ్రు లకు చెప్తూ ఉండాలన్నారు. వీరి వెంట ఎస్సై కొంక అశోక్, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థికి గాయాలైన ఘటనపై విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన



తల్లిదండ్రుల ఆందోళన.

* కబడ్డీ ఆడుతుండగా విద్యార్థికి గాయాలయ్యాయి
* తల్లితండ్రుల కు సమాచారం ఇవ్వని పాఠశాల యాజమాన్యం
* దీనిపై ఆగ్రహించిన తల్లిదండ్రులు గ్రామంలో పాఠశాల బస్సును అడ్డుకొని

**ఎల్కతుర్తి మార్చి 5 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సెయింట్ థామస్ పాఠశాల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకోకుండా విద్యార్థులతో క్రీడలు ఆడించడంపై తల్లిదండ్రులు మండిపడ్డారు. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దామెర గ్రామానికి చెందిన అల్లెపు శ్రీను, పద్మ దంపతుల కుమారుడు అంజి సెయింట్ థామస్ హై స్కూల్ లొ ఏడవ తరగతి చదువుతున్నాడు. ఫిబ్రవరి 12 నాడు పి టి సార్ తిరుపతి విద్యార్థుల కు కబడ్డీ ఆడిస్తూ తను విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థి అంజికి వృషనాలమీద ఇంకో విద్యార్థి తన్నడంతో బలమైన గాయం అయింది. పి. టి సర్, కాని స్కూల్ యాజమాన్యం విద్యార్థి తల్లితండ్రులకు విషయం చెప్పలేదు. గాయం అయినా అయిదు రోజులకు నొప్పిబాగా అవడంతో ఇలా జరిగిందని విద్యార్థి తల్లితండ్రులకు చెప్పడంతో ముల్కనూర్ హాస్పిటల్ కు తీసుకెళ్ళినా తగ్గకపోతే స్కూల్ కెళ్ళి పి. టి సర్ ను అడిగితే అప్పుడు ప్రిన్సిపాల్ కార్తీక్ రావు నిను హాస్పటల్ కు తీసుకెళ్తా అన్ని నినే చూసుకుంటానని చెప్పి హుజురాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్తే స్కాన్ చేసి చూసాక బ్లెడ్ గడ్డ కట్టింది. హన్మకొండ కు తీసుకెళ్లామని చెప్పడంతో హన్మకొండ హాస్పిటల్ లొ సర్జరీ చేసి వృషనాన్ని తీసేసారు. హాస్పటల్ నుండి తీసుకచ్చినాక మాట్లాడుదాం అప్పటిదాకా ఎవరికీ చెప్పకు అన్న కార్తీక్ రావు ఇప్పుడు ఏంచేస్కుంటావో చేసుకో అని విద్యార్థి తల్లి తండ్రులను బెదిరిస్తున్నాడు. బుధవారం రోజునా దామెరా గ్రామంలో పాఠశాల బస్సును ఆపి విద్యార్థికి న్యాయం చేయాలని ఆందోళన చేశారు.

# ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

* కొత్తగూడ తుడుందెబ్బ మండలఅధ్యక్షులు పూనెం సందీప్



**కొత్తగూడ మార్చి 5 ప్రజా జ్యోతి కొత్తగూడ :** మండల కేంద్రంలో గాంధీనగర్ గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్యలు మార్చి 08, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివాసీ మహిళా రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలనీ కర పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు పూనేం సందీప్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం - దెబ్బ" ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 8, 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివాసి మహిళ రాష్ట్ర సదస్సు ములుగు జిల్లా ఏటూర్ నాగారం కేంద్రంలో ఉదయం 11 గంటలకు వై జంక్షన్ వద్ద ఉన్న కుమ్రం భీం విగ్రహం నుండి ఐటిడిఏ మీదిగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయంత్రం 04:00 గంటలకు ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక, ఆదివాసి మహిళా సంఘం ములుగు జిల్లా కమిటీ ఎన్నిక ఉంటుంది. అంతర్జాతీయ మహిళా సదస్సుకు ఆదివాసి ప్రజలు ఆదివాసి మహిళలు కార్యకర్తలు ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళ శ్రామికులను గౌరవించిన రోజు, మహిళలకు పని గంటలు తగ్గింపు, ఓటు హక్కు కావాలని మహిళలపై అణిచివేతకు కారణమైన బూర్జవా వర్గ వారసత్వాన్ని పాలదోలండి అంటూ వేలాదిమంది మహిళలు వెలిగెత్తి చాటిన రోజు ఇతర చారిత్రాత్మక సంఘటనతో పాటు 146 మందిని కోల్పోయిన ట్రయాంగిల్ ఫ్యాక్టరీ దుర్ఘటనను స్మరించుకున్న రోజు ఆరోజు మార్చి 8, 1910 లో కోపెన్ హెగన్లో రెండో అంతర్జాతీయ సమావేశంలో ప్రముఖ కమ్యూనిస్టు యూదురాలు క్లారా జట్లిన్ కు మార్చ్ 8 ని అంతర్జాతీయతను కలిగి ఉందని మహిళల హక్కుల ఉద్యమాన్ని గౌరవించిందని మహిళల విశ్వవ్యాప్త ఓటు హక్కును సాధించింది కావున ఆ రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం జరుపుకోవాలని ప్రతిపాదించింది.ఆమె ప్రతిపాదనను అందరూ ఆమోదించి ఇప్పటికీ 115 సంవత్సరాలు కావస్తున్నది. క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన ప్రకారం మార్చి 8, అంతర్జాతీయ మహిళాదినంగా నిర్ణయించబడింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మొదట 1911లో జర్మనీ,ఆస్ట్రియా, డెన్మార్క, స్విట్జర్లాండ్ లో జరుపబడింది.మనదేశంలో మహిళలు అత్యధికంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. రైతంగా, రైతు కూలీ మహిళలు తరతరాలుగా భూస్వామ్య దోపిడికి గురవుతున్నారు. మహిళలు అత్యధికులు రైతాంగ,శ్రామిక వర్గాలకు చెందినవారే. ప్రపంచ వ్యాప్తంగా ఐక్య రాజ్యసమితి ఆదివాసి మహిళల కోసం అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, భారత రాజ్యాంగంలో వివిధ రకాల నిబంధన ద్వారా స్త్రీలకు కొన్ని హక్కులు ప్రసాదించబడ్డాయి. మరోపక్క భారత రాజ్యాంగం ఆడ మగ సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించింది. కార్యక్రమం తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యుడు బీజ్జ సందీప్, సిద్దబోయిన కిషోర్, మోకాళ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి జమాయిల్ తోటలో అగ్ని ప్రమాదం



**ఆత్మకూరు, మార్చి 5 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బూర పద్మ రమేష్ లకు సంబదించిన పత్తిపాక శివారులోని మూడు ఎకరాల జామాయిల్ తోట బుధవారం విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ సంభవించి దగ్ధంమైంది. దీంతో జమాయిల్ తోటలో అగ్ని ప్రమాదం సంబవించి 5 లక్షల వరకు పంట నష్టం వాటినిందని బాధితుడు రమేష్ తెలిపారు. విధ్యుత్ శాఖ అధికారులు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



**మంగపేట, మార్చి 05 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ఎక్కటి సరోజినీ శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. బుధవారం మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం 118 విధ్యార్థులకు గాను 109 మంది విద్యార్థులు హాజరవగా 9 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ఇంచార్జ్ తెలిపారు.పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించి సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించామన్నారు.

## కొండూరు గ్రామంలోని ముస్లిం యువతకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



**రాయపర్తి, మార్చి 5, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో స్థానిక ముస్లిం యువత వినతి మేరకు, స్థానిక మస్జీద్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో స్పోర్ట్స్ కిట్ లను ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ పార్టీ ముఖ్య నాయకులు దేశబోయిన ఉపేందర్, గబ్బేట యాకయ్య, శాస్త్రీబోయిన యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ తండాలో నూతన హార్వెస్టర్ మిషన్‌ను ప్రారంభించిన ఎస్ .ఆర్. ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 5 ,ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం విద్యానగర్ తండా గ్రామంలో తాజా మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్ కు సంబదించిన నూతన హార్వెస్టర్ మిషన్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎస్. ఆర్. ఆర్.ఫౌండ్డేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, చందు రామ్, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

*మరిపెడలో ప్రథమ ఇంటర్ 485 విద్యార్థుల హాజరు

**మరిపెడ,మార్చి05(జ్యోతిజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రెండు సెంటర్లలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. బుధవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష జరగా మొత్తం 531 మందికి 485మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. మరిపెడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 279మందికి 247మంది హాజరవగా 32 మంది గైర్హాజరైయ్యారు.టీజీ మరిపెడ మోడల్ పాఠశాలలో మొత్తం 252 మందికి 238 మంది విద్యార్థులు హాజరవగా 14 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కోసం అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# అర్చక రత్న అవార్డు అందుకున్న రాజశేఖర శర్మ



**మంగపేట, మార్చి 05 ప్రజాజ్యోతి:** రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్దిగాంచిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర శర్మ కు అర్చక రత్న అవార్డు దక్కింది. ఇంటర్ నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిర్చువల్ ఆస్ట్రాలజర్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్వర్యంలో హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ముక్కామల రాజశేఖర శర్మను ఘనంగా సన్మానించి, అర్చక రత్న అవార్డుతో పాటు మేమెంటోను అందజేశారు. ఈ సంధర్భంగా ఇంటర్ నేషనల్ హిందూ టెంపుల్స్, స్పిర్చువల్ ఆస్ట్రాలజర్ వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ అర్చక రంగంలో ముక్కామల రాజశేఖర శర్మ విశిష్టమైన కృషి చేస్తున్నారన్నారు. ముక్కామల రాజశేఖర శర్మ ప్రతిభా పాటవాలను, కృషిని ప్రసంశించారు. రాజశేఖర శర్మ ఇంకా ఎన్నో అద్బుతమైన విజయాలను సాధించాలని, మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు. రాజశేఖర శర్మకు అవార్డు అందించడం, సన్మానించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాగా ముక్కామల రాజశేఖర శర్మకు అర్చక రత్న అవార్డు దక్కడంపై శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ అర్చకులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మంగపేట మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముక్కామల రాజశేఖర శర్మకు అభినందనలు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25% రాయితీని వినియోగించుకోవాలి

* మార్చి 31 గడువు..దరఖాస్తు దారులకు ప్రభుత్వ ఆఫర్
* మరిపెడ మునిసిపల్ కమిషనర్ కే నరేష్ రెడ్డి



**మరిపెడ, మార్చి05(ప్రజాజ్యోతి)** నిర్ణిత గడువులోగా దరఖాస్తు దారులు ఎల్ ఆర్ ఎస్ చెల్లిస్తే వారికి మొత్తంపై 25 శాతం మిన హాయింపు వర్తిస్తుందని మరిపెడ మునిసిపల్ కమిషనర్ కే నరే ష్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం ఆయన మరిపెడ మునిసిపా లిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.మరిపెడ మునిసిపాలిటీ పరిధిలో మొ త్తం 1248 దరఖాస్తులు నమోదు కాగా,ఒకరు ఎల్ ఆర్ఎస్ కట్టినట్లు తెలిపారు.మిగతా వారు మార్చి 31లోగా ఎల్ ఆర్ ఎస్ కట్టుకోవాలని సూచించారు.ఎల్ ఆర్ దరఖాస్తు దారుల కోసం మరిపెడ మునిసిపాలిటీలో స్పెషల్ డెస్క్ ఏర్పాటు చేశామని,12కౌంటర్లు ఉంటాయన్నారు.ఒక్కో కౌంటర్లో 100 చొప్పున 1247దరఖాస్తుదారులకు కాల్ చేసి వారిని ఎల్ ఆర్ఎస్ కట్టుకునే విధంగా మొటివేట్ చేస్తామన్నారు. అంతే కాకుండా సందేహాలు ఉన్న వారు మునిసిపాలిటీలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ రాయితీని దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాయపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ముందు ఖాతాదారుల ఆందోళన

**రాయపర్తి ,మార్చి 5, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలో చోరీ కి గురైన ఎస్.బి. ఐ .బ్యాంకులో బంగారం పోగొట్టుకున్న ఖాతాదారుల బుధవారం ఆందోళన బ్యాంకు ముందు ఆందోళన చేశారు.బాధితులకు బంగారం విలువ కట్టిస్తానని చెప్పి బ్యాంకు చుట్టూ తిప్పిస్తున్నారని బాధితుల ఆందోళన. రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో పోయిన బంగారానికి తరుగు తీసి డబ్బులు చెల్లిస్తామని బాధితులకు చెప్పున్న బ్యాంక్ అధికారులు.వాయిదాలు పెడుతూ బ్యాంక్ చుట్టూ తిప్పుతున్నారని బాధితులు ఆందోళనకు దిగారు.మా బంగారానికి మార్కెట్ ధరను చెల్లించాలని బ్యాంక్ అధికారులను నిలదీసిన బాధితులు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బ్యాంకు ఖాతా దారులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి

* పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు
* పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి
* జిల్లాలో 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు పరీక్షలకు 3134 మంది విద్యార్థులు
* అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ.సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా,రెవెన్యూ, పోలీస్,వైద్య,పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్, అలాగే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిధంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు,సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షాకేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగానే మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్,పెన్,పెన్సిల్, రబ్బర్, హల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు.అదే విధంగా పరీక్షాకేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని,అలాగే విద్యార్థులకోసం ఎస్సెస్సీ ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటుచేసిన సీసీకెమెరాల పనితీరును ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ సదానందం,డిఎం హెచ్ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు,రవాణా శాఖ ఎంవిఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోలర్ మోహన్, ఎస్టీఓ సురేష్,బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్,ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి జయదేవ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎస్ఎల్బీసీలో ప్రమాదం...

- ఎమ్మెల్సీగా బిజెపి గెలవటం రాష్ట్రానికే ప్రమాదం
- బిజెపి పై పొలిటికల్ ఫైట్ జరగాలి..!
- సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మిర్యాలగూడ, మార్చి 05,( ప్రజాజ్యోతి ): ముందు చూపులేని ప్రభుత్వ వైఖరితో ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగిందని, ఎమ్మెల్సీగా బిజెపి గెలవటం రాష్ట్రానికే ప్రమాదం అన్నారు సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం. నల్లగొండ జిల్లామిర్యాలగూడలో సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ లతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు. సొరంగ మార్గం త్రవ్వేటప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం అన్నారు. దశాబ్ద కాలం తర్వాత మొదలుపెట్టే పనులలో కనీస జాగ్రత్తలు చేపట్టకపోవడం ప్రభుత్వ అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయాక సహాయక చర్యలు చేపట్టటం చేతులు కాలాక ఆకులు



పట్టుకున్న చందంగా ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సొరంగ మార్గం పనులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఎస్ ఎల్ బి సి ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రమాదం పట్ల ప్రధాన పార్టీలు పరస్పర విమర్శలు మాని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, సొరంగ మార్గం పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మేలు చేసేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ గా బిజెపి గెలవటం రాష్ట్రానికే ప్రమాదం అన్నారు. రాష్ట్రంలో బిజెపి బలంగా పుంజుకుందంటే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం మతాల మధ్య కొట్లాటలు కులాల మధ్య తోపులాటలు, పార్టీల ఫిరాయింపుల కోసం భారీ ఎత్తున కొనుగోలు వ్యవహారాలు వెలుగులోకి వస్తాయన్నారు. బిజెపి మతతత్వ పార్టీ అన్నారు. తెలంగాణలో బిజెపిని నిలువరించడంలో ప్రధాన పోటీదారు అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకునే బి ఆర్ఎస్ పార్టీల పాత్ర ఏమిటని ప్రశ్నించారు. బిజెపికి కాంగ్రెస్ సహకరిస్తుంది అంటూ బి ఆర్ఎస్, బి ఆర్ఎస్ బిజెపి ఒకటేనని కాంగ్రెస్ విమర్శించటం తప్ప సైధంతికంగా రాజకీయంగా బిజెపిని విమర్శించడం లేదని ఎద్దేవా చేశారు. బిజెపితో రాష్ట్రానికి జరగబోయే ప్రమాదాన్ని అంచనా వేయాల్సిన అవసరం ఆ రెండు పార్టీలకు ఉందన్నారు. బిజెపితో పొలిటికల్ ఫైట్ జరగాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపితో రాష్ట్రానికి ఉన్న ప్రమాదంపై ప్రజల్లోకి తమ పార్టీ తరఫున తీసుకెళ్తామన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ పై గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నల్లగొండ జిల్లా కార్యదర్శులు నూనె నాగేశ్వరరావు,తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేష్, సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లు,రవి నాయక్,ఎండి సలీం,డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావాండ్ల పాండు, కోడి రెక్క మల్లయ్య,అరుణ,పల్లా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పై ప్రతిపక్షాల విష ప్రచారాలను సోషల్ మీడియా వారియర్స్ ధీటుగా తిప్పి కొట్టాలి ...!

– జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్దు

దామరచర్ల, మార్చి 04,( ప్రజాజ్యోతి ): ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు విష ప్రచారాలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ ని కోరారు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు ధనావత్ సిద్దు నాయక్. బుధవారందామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటు న్నది. బి ఆర్ ఎస్ హయాంలో కేసులయి కోర్ట్ ల చుట్టూ తిరిగి వేల రూపాయలు విద్యుత్ బకాయలు కట్టిన పరిస్థితి ఉండేది.ఒక్క రూపాయి ఛార్జి ఇవ్వకుండా ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిరూపించుకుం దన్నారు . గత తెరాస పాలనలో విడతలుగా విడుదల చేసి మాఫీ వడ్డీలకే సరిపోయే దన్నారు. 1500 రూపాయలు వున్నా గ్యాస్ 500 లకే ఇచ్చి సర్కార్ మహిళలకు,ఆరోగ్య శ్రీ 10 లక్షల కు పెంచి హాస్పిటల్ లో వున్నా రోగులకు అండగా నిలబడిందన్నారు . మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎటువంటి ఆంక్షలు లేకుండా బ్యాంకు లు నేరుగా నగదు ఇచ్చే ప్రక్రియ వ్యాపారాలు చేసుకొని ప్రతి అడ బిడ్డ తన కాళ్లపై తను



నిలబడే మర్యాద ఇచ్చింది తమ ప్రభుత్వం అన్నారు . గూడు లేని నిరుపేద తల్లులకు ఇందిరమ్మ ఇల్లు. భూమి లేని కూలి కుటుంబాలకు 12 వేల రూపాయలు చేయూత. ఇలా చెప్పుకుంటా పోతే సంవత్సరన్నర కాలంలోనే రాష్ట్రంఅప్పుల పాలులో వున్నా ఎక్కడ తగ్గకుండా సి ఎం రేవంతరెడ్డి ప్రజా పాలనను అందిస్తున్నారన్నారు.
ప్రాజెక్ట్ ల పేరు మీద కోట్ల రూపాయలు దండుకొని అన్ని వ్యవస్థలను అప్పుల పాలు చేసి సిగ్గు లేకుండా సోషల్ మీడియా లో అబ్బదలను ప్రచారం చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకుల భరతం పట్టాలని,ఇక నుండి కాంగ్రెస్ నాయకులు వాట్సాప్ గ్రూప్ లలో ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ జిల్లా నాయకుడు నాగు నాయక్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, డీసీసీ ఎస్టి సెల్ నాయకులు రవి తేజ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలం వేణు, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వంశీ నాయక్, మోహన్ నాయక్, బాలు నాయక్, మోహన్ రెడ్డి, శివ నాయక్, కోటి రెడ్డి, సైదా నాయక్, మంగతా నాయక్, కిషన్ నాయక్,పరంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి10వ తేది నుండి 15 వరకు చెన్నకేశవ స్వామి జాతర

### పిల్లలమర్రిలో అధ్యయన బ్రహ్మోత్సవాల ను జయప్రదం చేయండి

### జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి: ఆలయ కమిటీ

సూర్యాపేట రూరల్,మార్చి 05(ప్రజాజ్యోతి):



మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాలు ఈ నెల 10వ తేది నుండి 15వ తేది వరకు ఆలయంలో వైభవంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గూకంటి రాజబాబు రెడ్డి తెలిపారు.గత 120 సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగుతూ ప్రతి ఏటా ఎంతో



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ఈ సంవత్సరం జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాకు అతి చేరువలో ఉన్న పిల్లలమర్రి నందు కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయాలు ఉన్నాయి.ప్రాచీన శిల్పకళకు వేదికగా పిల్లలమర్రి పేరుగాంచింది.ఇక్కడ ఉన్న ఆలయాలు పురాతన కాలం నాటివి జిల్లాలో ఉత్తర ముఖం కలిగి ప్రాచీన ఆలయంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి గాంచింది అన్నారు.ఇక్కడ స్వామి వారు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొలువుదీరి భక్తుల ఇతి బాధలను నివారిస్తున్నారు.వివాహం సంతానం ఆరోగ్యం ఐశ్వర్యం కోసం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ముడుపులు కట్టి ప్రదక్షిణాలు చేయటం ఇక్కడ విశేషం.పిల్లలమర్రి చుట్టుపక్కల కాకుండా సదూర ప్రాంతాల నుండి ఆలయానికి భక్తులు వచ్చి వారి మొక్కులు చెల్లించుకుంటారని సూచించారు.ప్రాచీన ఆలయాలకు పిల్లలమర్రి నిగూఢ క్షేత్రం అని భక్తులు వేలాదిగా తరలి వచ్చి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి జాతరను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు,ఆలయ ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు,ఉమ్మెంతల హరిప్రసాద్,వైస్ చైర్మన్ మంగపండ్ల మల్లికార్జున్ కమిటీ సభ్యులు కందకట్ల రాంబాబు,బంగారి కృష్ణయ్య,బంగారి సైదమ్మ మల్లయ్య,కుమ్మరికుంట్ల జనయ్య ,గంపల శంకర్,కోనేటి కృష్ణ,చెరుకుపల్లి రాజు,లోడే వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్లాకోమా కేంద్రాన్ని ప్రారంభం

నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాబోయే రెండు మాసాలలో నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మోడల్ పిహెచ్ సిలు గా తీర్చిదిద్దనున్నట్లు



రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోనే ప్రభుత్వ వైద్యశాలలో మొదటిసారిగా ఏర్పాటుచేసిన గ్లాకోమా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. గ్లూకోమా వల్ల వచ్చే కంటి వ్యాధుల నిర్ధారణకు సంబంధించి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో గ్లూకోమా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా 40 సంవత్సరాలు పైబడిన వారందరూ వారి కంటిచూపుకు సంబంధించిన గ్లూకోమా పరిస్థితులను తెలుసుకోవడమే కాకుండా, గ్లూకోమా ఉన్నట్టు గుర్తించినట్లయితే కంటి చూపు పోయే ప్రమాదం నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్య ఇస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలతో ఒక ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో సాధారణ ప్రసవాలతో పాటు, చిన్న చిన్న ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో వేసవిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత అన్ని పాఠశాలు, హాస్టళ్లలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. కనగల్ నుండి నాగార్జునసాగర్ సాగర్ హైవే కలిపే విధంగా 15 కోట్లతో రోడ్డుకు టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. అలాగే కనగల్ మండలానికి 60 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కనగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అద్దె భవనాలలోనైనా వీటిని నిర్వహించదానికి చర్యలు తీసుకోవాలని, వీటికి పక్క భవనాలు సైతం నిర్మిస్తామన్నారు. నల్గొండ



నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లెముల ద్వారా అన్ని చెరువులకు నీరు ఇవ్వడం జరిగిందని, ఎస్ఎల్ బిసీ సంఘటన దురదృష్టకరమని, అయితే త్వరలోనే ఎస్ఎల్ బి సి టన్నెల్ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్ పి హెచ్ సి లో గ్లూకోమా కేంద్రంతోపాటు, అధునాతన ఆటో క్లేవ్స్, డిజిటల్ వేవ్ మిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్లూకోమా మిషన్ ద్వారా కంటికి సంబంధించిన సమస్యలను గుర్తించవచ్చని, గ్లూకోమాకు మందు లేదని, ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ఆమె వెల్లడించారు. పేదవారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ సుపర్ణ మహేంద్ర తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టి జి ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, డిఎస్పి శివశంకర్ రెడ్డి, కనగల్ పి హెచ్ సి వైద్య అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించాలి

**పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాన్ని తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**కేజీబీవీ ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలని, పేద పిల్లల్ని సొంత పిల్లలుగా భావించి మంచి చదువు అందించాలి**

**ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత పెంచేలా బోధన ఉండాలని ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ మార్చి 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): పదో తరగతి విద్యార్థులు 10 కి 10 జిపిఎ



సాధించే విధంగా ప్రిన్సిపాల్ తో పాటు, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయానా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నల్గొండ జిల్లా, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రారంభయానికి వచ్చిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. కేజీబీవీ



ద్వారా ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలని, పేద పిల్లల్ని సొంత పిల్లలుగా భావించి మంచి చదువు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత పెంచేలా బోధన ఉండాలని ఇందుకు ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో మూడు నెలల్లో ఉత్తమ ఫలితాలను చూపిస్తే పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కలుగజేస్తామన్నారు. అతి ముఖ్యమైన తాగునీరు, ప్రహరి నిర్మాణాన్ని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనగల్ కేజీబీవీ పాఠశాలలో అన్ని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపడంతోపాటు, కలర్లు వేయించడం జరిగింది చెప్పారు. అంతకు ముందు మంత్రి కనగల్ జెడ్పిహెచ్ఎస్ లో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అంతేకాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**దృష్టిలోపాన్ని నిర్లక్ష్యం చేయవద్దు**

**మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**

**మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు**

కోదాడ టౌన్, మార్చి 5 (ప్రజా జ్యోతి): పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావులు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో పబ్లిక్ ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, కోదాడ పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా వారు



అభినందించారు. దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా పరీక్షలు,స్కానింగ్ నిర్వహించి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పట్టాభిరెడ్డి, కార్యదర్శి బొల్లు రాంబాబు, మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, శేఖర్,నాగేశ్వరరావు, కారుమంచి సత్యనారాయణ, రాబిన్, హరిబాబు, విద్యాసాగర్ రావు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతటి పారిజాత నరసింహ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

చిట్యాల మార్చ్ 05(ప్రజాజ్యోతి): చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన నకరికల్లు శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్య అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా వెలిమినేడు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము అంశాల శ్రవణ్,గోలి నరేష్ ఆధ్వర్యంలో వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఫ్యాడ్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అరూరి నరసింహ,కాటం సత్తయ్య,దేశపోయిన మల్లేష్,గోలి మహేష్, చింతకింది వెంకటేష్, వడ్డేపల్లి శివప్రసాద్,ఎండి అమీర్, ఉమెంతల శివ,ఆరూరి శివకుమార్, గుండ్లపల్లి సైదులు, బైకాని స్వామి,ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నాగిరెడ్డిపేట్,మార్చి05(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డిఈఓగా సత్యనారాయణ గౌడ్, ఎంఈఓగా సాయికృష్ణ ప్రధానోపాధ్యాయులుగా ప్రవీణ్, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఆకాంక్ష, యశస్వి, అమృన్, సుమయ, అయాన్, భగత్తేజ, భరత్, మహేశ్వరి వరలక్ష్మి, శరణ్య వ్యవరిహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తోటి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, తోటి విద్యార్థులకు తరగతులలో ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పటం మరిచిపోలేనిదిగా ఉంటుందని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజు, ఉపాధ్యాయులు పరమేశ్వర్, దిగంబర్, మొయినొద్దీన్, జ్వాల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కొరకు కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించండి





రామారెడ్డి మార్చ్ 5 (ప్రజా జ్యోతి) గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎఐసిసి జనరల్ సెక్రెటరీ మీనాక్షి నటాజన్ ని మర్యాదపూర్వ కలవడం జరిగింది. గత నలభై సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్నామని విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా న్యాయం చేస్తానని నటరాజన్ అన్నరని గీరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోసానిపేట గ్రామ మాజీ సర్పంచ్ నటరాజ్ ను కలవడం జరిగింది.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

# పదవిలో ఉన్న లేకపోయినా, ఆపదలో ఉంటే ఆదుకుంటా

– మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్!

– నాలో ఊపిరి ఉన్నంతవరకు మీతోనే ఉంటా!





(ప్రజా జ్యోతి) ఆర్ సి, మార్చ్ 5 బీర్కూర్. కామారెడ్డి జిల్లా, బీర్కూరు మండల కేంద్రంలో విద్యుత్ ఘతాముతో మూడు పెంకుటిల్లు దగ్ధమైన ఘటనలో మూడు కుటుంబాలు రోడ్డున పడడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ , బీర్కూర్ గ్రామానికి చేరుకొని వారికి ఓదార్చారు . ఆయన ఆ మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం, 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా మైనారిటీ సోదరుడు, చందా ట్రాక్టర్ డ్రైవర్ అతను కొద్ది రోజులుగా పెరాల్సిస్ తో బాధపడుతూన్నాడు అని తెలుసుకొని అతనికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం ఉండేటట్లు చూస్తానాని హామీ ఇచ్చారు. నేను పదవిలో ఉన్న లేకపోయినా , నా ఊపిరి ఉన్నంతవరకు కార్యకర్తలతో ఉంటానాని భరోసా ఇచ్చా రు. నేను మీ వాడిని, మీతో ఉంటానని, మీకు ఏదైనా అవసరం వస్తే నిర్మోమాహటంగా తనకు సంప్రదించవచ్చని తెలిపారు. గతంలో 10 సంవత్సరాలుగా శాసనసభ్యుల చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ద్రోణవల్లి సతీష్, కొన్ని అన్వర్యా కారణాల వలన పార్టీలకు దూరంగా ఉంటూ స్వచ్ఛందంగా కార్యకర్తలకు ప్రజలకు తన వంతు సహకారం ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటానని ,ఎవరు కూడ ఆధైర్య పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పోగు పాండు,ఓంకార్ ,సాయిలు, పోతుల వెంకటేశం, పడితే నారాయణ, గుళ్ళు, సలీం, రమేష్, ,పోశెట్టి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవతకు మారుపేరు మారూ మాస్టర్

– సామాజిక రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ





రామారెడ్డి మార్చ్ 5 (ప్రజా జ్యోతి) తాను వెలుగుతూ చుట్టూరా కమ్మిన చీకట్లను తరిమేయుడమే దీపం సుగుణం. అలాంటి ఉపాధ్యాయ కోవకు చెందిన మారూ మాష్టారు గొప్ప గొప్ప పదవులు, అధికారాలేవి ఆశించకుండా అజ్ఞానపు చీకట్లను తొలగించిన తొలి విజ్ఞాన జ్యోతి. ఆదివాసీలను, ఇతరులను అభివృద్ధి పథంలో నడిపించడానికి వారిలో చైతన్యం కలిగించాలనే తపనతో తాను మానవత విలువలు వంట పట్టించుకున్న అరుదైన వ్యక్తి సిడాం మారూ. స్వాతం త్ర్యానంతరం 1962లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన తొలి ఆదివాసీ ఉపాధ్యాయుడు ఆయనే. రాజ్ గోండ్ తెగకు చెందిన సిడాం మారూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని గడల్ పల్లి ఏజెన్సీ గూడేనికి చెందిన సిడాం చైతూ, కాసుబాయి దంపతులకు 1925, ఫిబ్రవరిలో జన్మించాడు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తమ జాతిలో వెనుకబాటుతనాన్ని పోగొట్టాలంటే కనీస అక్షర జ్ఞానం నింపాలనే ఆశయంతో ఉపాధ్యాయ వృత్తిపై మక్కువ చూపాడు. అప్పటి నైజాం ప్రభుత్వంలో గిరిజన జాతులపై పరిశోధన చేస్తున్న ఆంత్రోపాలజిస్టు ప్రో. హైమండార్ఫ్ అంటే మారూ మాస్టారు కు అమితమైన భక్తిభావం. ఆ సాన్నిహిత్యంతో హైమండార్ఫ్ సలహా మేరకే మారూ "మాస్టారు" వృత్తిని స్వీకరించారు. అభివృద్ధి మాట అటుంచితే, బాహ్య ప్రపంచమే తెలియని అడిమ తెగలైన రాజ్ గోం లా పర్ధాన్, నాయకపోడు, తోటికోయ (స్వజాతి) గిరిజనులను చేరదీస్తూ తమ మాతృభాష ద్వారా భోధించేవారు. 1938-40ల మధ్య కుమరంభీం అతని అనుచరులు, నిజాం పోలీసులను సమర్థంగా ఎదుర్కొంటూ, వీరోచిత పోరాటం చేస్తున్న కాలంలో స్వజాతీయులెవరో, దాయాదులెవరో తెలియని సంకట స్థితి. 1940 లో జరిగిన జోడెన్ ఘాట్ పోరాటంలో క్షతగాత్రులైన తమ వారిని దాచిపెట్టి, అవసరమైన సపర్యలు చేసిన మానవీయుడు, దయామయుడు మారూ. 1983, ఫిబ్రవరి 28న ఉపాధ్యాయ వృత్తి నుండి పదవీ విరమణ పొందిన మారూ మాస్టర్ వెనువెంటనే ఉట్నూరులోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) తరపున నెలకు రూ. 400/- కనిన వేతనంపై ఆదివాసీ అభివృద్ధి నిర్వాహకుడిగా నియమితులయ్యారు. ఐటిడిఏ ప్రవేశ పెట్టిన పలు పథకాలను, ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని గిరిజనులందరూ అభివృద్ధి చెందాలని చైతన్యం కలిగించిన ఘనత ఆయనకే దక్కుతుంది. గిరిజనులకు అండగా నిలబడి గిరిజనాభివృద్ధిలో ఆదివాసులను భాగస్వాములుగా చేస్తున్న హైమండార్ఫ్ స్థాపించిన రాయ్ సెంటర్లను పునఃప్రారంభించడానికి తగు కృషి చేశారు. తన జీవితాంతం గిరిజనాభివృద్ధికి పాటుపడిన మారూ మాస్టర్ అకాలంగా 2000, మార్చి 6న ప్రకృతి ఒడిలోకి చేరినప్పటికీ.. అదివాసీల మదిలో మారూ జ్ఞాపకం మరువలేనిది. తండ్రి బాటలోనే తనయుడు సిడాం అర్జు ప్రస్తుతం రచయితగానే గాక గిరిజన సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తుండటం ఆదివాసీ సమాజానికి గర్వ కారణం.

# ఎల్లారెడ్డి పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కవతు





ఎల్లారెడ్డి మార్చి -5(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎల్లారెడ్డి పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల కవాతు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో 40 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులకు కలిసి ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్, పెద్ద మసీద్,గాంధీ చౌక్, బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దనే ఉద్దేశంతో పోలీసులు అండగా ఉంటారని సమాచారం ఇవ్వడం కోసం కవాతు నిర్వహించినట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని చెప్పారు. ప్రజలకు తామున్నామని భరోసా కల్పించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది టీఎస్ తాభేల్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి కష్టాలు.. ఎండుతున్న పంట పొలాలు.. ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్న రైతులు..





ధర్పల్లి( ప్రజా జ్యోతి ) 5 మార్చి అరుగాలం కష్టపడి భూమినే నమ్ముకున్న రైతన్నకు ఈసారి రబీ సీజన్ కన్నీళ్ళే మిగులుస్తోంది. వరి కంకి పొట్ట దశకు వచ్చేసరికి సరిపడా నీరు లేకపోవడంతో. చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీంతో గత్యంతరం లేని కొందరు రైతులు తమ ఆశలు వదులుకొని ఏమి చేయలేని పరిస్థితిలో వేసిన పంటలను వదిలేస్తున్నారు. ఇది మూగజీవాలకు మేతగా పనికొస్తుంది మరికొన్ని చోట్ల చేతికొచ్చిన పంటని వదులుకోవటం ఇష్టం లేని రైతులు ట్యాంకర్లను అద్దెకు తీసుకొచ్చి తమ పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా పంటలు పడడంతో రబీ సీజన్ పై కూడా రైతన్నలు ఎంతో ఆశలు పెంచుకున్నారు కానీ ఖరీఫ్ సీజన్లో చివరి వరకు వర్షాలు కురవకపోవడం కారణంగా భూగర్భ జలాలు అంతంత మాత్రమే సమకూరాయి దీంతో రబీలో పంటలకు సరిపడా నీరు లభించడం లేదు ఖరీఫ్ సీజన్లో కురిసిన వర్షాలను రైతులు అంచనా వేయలేక పోయారు అంతేకాకుండా ఖరీఫ్ సీజన్లో సన్న వారి ధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ రైతులకు అందించింది సన్నాలు పండించిన రైతులకు ఇది ఎంతో లబ్ధి చేకూర్చింది గత ఖరీఫ్ సీజన్లో బోనస్ పై భరోసా లేని కొందరు రైతులు దొడ్డు రకం వారి ధాన్యాన్ని పండించారు కానీ తర్వాత సన్నాలకు బోనస్ లభిస్తుందని గ్రహించిన సదరు రైతులు సైతం ఈ సీజన్లో సన్నాల వైపే మొగ్గు చూపారు పంట చేతికి రావాలంటే దొడ్డు సన్నారకాంకుమధ్య కనీసం 20 రోజుల వ్యత్యాసం ఉంటుంది ఈ నేపథ్యంలో రబీ సీజన్లో రైతులంతా పెద్ద మొత్తంలో సన్నాల వైపే మొగ్గు చూపటం జరిగింది పంట చేతికి రావడం కూడా ఆలస్యం అవుతుంది దీనికి తోడు భూగర్భ జలాలు అడుగంటి పోవటం మండుటి ఎండలు వెరసి చేతికొచ్చిన వంటలు చివరి దశలో వెండి పోవటం జరుగుతుంది ఒకటి లేదా రెండు తడులు ఇస్తే పంట చేతికి వస్తుందని భావించిన రైతులు ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నారు ఒక దప ఎకరం పొలం తడి ఇవ్వటానికి మూడు నుండి నాలుగు వేలు ఖర్చు పెడుతున్నారు కొన్నిచోట్ల పొట్ట దశలోనే పంట పొలాలు ఎండిపోవటంతో రైతులు కన్నీరు పెడుతున్నారు ఎండిన పొలాలను గుర్తించి తమను ఆదుకోవాలని ప్రభుత్వంని కోరుతున్నారు

## పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు



రామారెడ్డి మార్చ్ 05 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం గిద్ద గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఈ సంధర్భ%శీ%గా విద్యార్థులకు పరీక్షలలో ఎటువంటి భయం లేకుండా పరీక్షలు రాయలని సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది. అలాగే గ్లోబల్ యూత్ అద్వర్యంలో పరీక్ష సమాగ్రిని సిఆర్పి మహమూద్ స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య మరియు ఉపాద్యాయ బృందం, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆనంద్, మహమూద్ పాల్గొన్నారు.

## జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ





రామారెడ్డి మార్చ్ 05 (ప్రజా జ్యోతి) భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన సదాశివనగర్ పి ఆర్ టి యు అసోసియేట్ ప్రెసిడెంట్ హనుమంతుల బాలకిషన్ హై స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతోల బాల్ కిషన్ టిచర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు బాగా చదివి ఎగ్జామ్స్ మంచిగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వారి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

– మాజీ జెడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి



రామారెడ్డి మార్చ్ 05( ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా ఫ్లోర్ లీడర్ మాజీ జడ్పిటిసినా రెడ్డి మోహన్ రెడ్డి రామారెడ్డి మండలం ఈసన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం భైరయ్య అనారోగ్యంతో హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది. కావున వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి,పేద కుటుంబాలకు ఇలాంటి సేవలు చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమకొండ రాజు, కొక్కొండ రాజలింగం, ఎర్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అనదికార ప్లాట్లు, లే అవుట్లు క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 5. మంగళవారం సాయంత్రం అడ్లూరు గ్రామ శివారులోని మున్సిపల్ వార్డు నెంబర్ 19 లోని సర్వే నెంబర్ 525 లో గల ప్లాట్లను మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల క్రమబద్ధీకరణ పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న వారు 25 శాతం రాయితీతో డబ్బులు చెల్లిస్తే సదరు ప్లాట్లను పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అర్జి దారులు రాయితీ రుసుమును చెల్లించి క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడ్పల్ ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

* విద్యార్థుల కొరకు ఉపాధ్యాయులు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు
* కడ్పల్ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించిన ఎంఈవో ఎన్.శ్రీనివాస్



**సిర్గాపూర్ మార్చి 05(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం నాడు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ సహకారంతో ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్ ను ఎంఈవో నాగారం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...మంచి భోజనంతో పాటు విద్యార్థుల కొరకు ఉపాధ్యాయులు తమ వంతు కృషితో తమ విద్యార్థులు కూడా మినరల్ వాటర్ త్రాగాలనే సంకల్పంతో మంచి ఆలోచనతో మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు బన్సిలాల్, ఉపాధ్యాయ బృంధం, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

ఎంపీడీవో చంద్రశేఖర్



**అల్లాదుర్గం మార్చి 05 (ప్రజాజ్యోతి)** మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపీడీవోగా గత మూడు సంవత్సరాలుగా సేవలందించిన కే శంకర్ కు అల్లాదుర్గం మండల ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల ప్రేమాభిమానాలు చూపుతూ వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసేవారని గుర్తుచేశారు. పనిచేసిన రోజులలో పై అధికారుల ప్రశంసలు పొందడమే కాకుండా మండలానికి మంచి పేరు తేవడం గర్వకారణం అన్నారు. ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని అయిన ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన ఇన్చార్జి ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలో మూడు సంవత్సరములు పని చేసినందుకు గర్వంగా ఉందని అందరి సహకారంతోనే ప్రజలకు మంచి సేవలు అందించామని పేర్కొన్నారు. తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదని కొనియాడారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్. జూనియర్ అసిస్టెంట్ సజ్జత్ అలీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన:ఎస్సై వెంకట్ రెడ్డి




**సిర్గాపూర్ మార్చి 05(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి బుధవారం నల్లవాగు గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ ప్రమాద్దకరమని అన్నారు. ద్విచక్రవాహనం నడిపే వ్యక్తి కచ్చితంగా 18 సం పైబడి ఉండాలి, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండ కల్గి ఉండాలన్నారు. తప్పని సరిగా శిరస్తం(హెల్మెంట్) ధరించాలన్నారు. వాహనానికి ఇన్సూరెన్స్, ఆర్సీ, వాహనానికి సంబందించిన ధృవ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సిగ్నల్స్ వద్ద నిబంధనలు, జీబ్రా క్రాసింగ్, మలుపుల వద్ద ఎండికెటర్స్ పలు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, చట్టాలపై అవగాహన బాల్య వివాహం, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అయన వెంట పోలీస్ సిబ్బంది, గురుకుల ప్రిన్సిపాల్ తిరుపతైయ్యా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు డీఈవోగా శ్వేత, ఎంఈఓ గాయత్రి, ప్రిన్సిపాల్ గా విగ్నేష్, మిగతా విద్యార్థులు టీచర్లుగా తమ విధులను నిర్వర్తించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. తదుపరి వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని తెలియజేశారు మరియు విద్యార్థులు జీవితంలో లక్ష్యాల వైపు అడుగులు వేస్తూ తమ గమ్య స్థానాలను చేరుకోవాలని ఉన్నతమైన ఆశయాలతో కూడిన జీవితం గడపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కల్పన నాగలక్ష్మి శివశంకర్ అనిత సువర్ణ సోని లక్ష్మి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం చట్టాలు ఏ దిక్కున ప్రయాణిస్తున్నాయి

* మండలంలో అన్యాయాలు అక్రమాలు జరుగుతుంటే చట్టాలు పనిచేయడం లేదు అధికారులకు
* కొంతమంది అధికారులు ఏకంగా చట్టాలను చేతుల్లోకి తీసుకొని ఆడింది ఆటగా ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు
* అక్రమ మట్టిదంధ తో మొదలు పెడితే పలుకు రాళ్ల వ్యవహారం వరకు అధికారుల చేతివాటం జోరుగా కనిపిస్తుంది
* మైనింగ్ అధికారులు లేక అధికారులకు ఇష్టరాజ్యం తాను చెప్పిందే వేదం అన్నట్లుగా మనోహరాబాద్ మండలంలో చట్టాలు ఉల్లంఘిస్తున్న అధికారులు



**మనోహరాబాద్, మార్చ్ 05 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలో రాజ్యాంగం చట్టాలు పనిచేయడం లేదంటూ కొంతమంది అధికారులు చట్టాలని చేతిలోకి తీసుకొని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారులు లేక అక్రమంగా మట్టి తరలించే రవాణా మాఫియాకు రాత్రి వేళల్లో పలుకు రాళ్ల రవాణా అడ్డుకోవడానికి అధికారులకు చట్టాలు గుర్తుకు రావడం లేదా అని పాలవుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్న చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులు రైతుల రిజిస్ట్రేషన్ తో మొదలుపెట్టుకొని ఎన్నో అక్రమాల జరుగుతున్న చట్టం నా చేతిలోనే ఉంది కదా అని అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. హైదరాబాద్ కూతవేటు దూరంలో ఉన్న కాళ్ళకల్, జాతీహార గారికి ఆనుకొని ఉన్న కొంత మంది రైతుల భూములు కొనుగోలు చేసి ఒక్కో భూమి రెండు సార్లు భూ రిజిస్ట్రేషన్లు చేసి లే అవుట్లు నిర్మాణం ఏర్పాటు చేసిన మరి కొంతమందిని వారిని ఆసరాగా చేసుకొని ఏకంగా కబ్జాలకి పాల్పడుతున్నారు. మనోహరాబాద్ మండలంలో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులకు చట్టాలు గుర్తుకు రావడం లేదా అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. మెదక్ జిల్లాలో రెండో పారిశ్రామిక ప్రాంతం గా చెప్పుకోబడిన కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, కొండాపూర్, పరిశ్రమలలో తయారయ్యే ముడి సరుకులు ఒక్క వే బిల్ తో మూడు రోజులపాటు ఒకే వే బిల్ పై సరుకులు తరలిస్తున్న పట్టించుకునే అధికారకరువాయాడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను కాలయాపన రాస్తున్న అధికారులకు ఇలా చేస్తే పారిశ్రామిక ప్రాంతమైన గ్రామాలలో నకిలీ దంతాలు ఎన్నో జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమన హారం. సివిల్ సప్లై మొదలుకుంటే మైనింగ్ ధాబా హోటల్ ఇతరత్రా చెప్పుకుంటే ఎన్నో ఉన్నాయి. ఇలాంటివన్నీ గాలికి వదిలేసి చట్టమే నా చేతిలో ఉంది కదా అని అధికారులు పనితీరు వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ పూత వేటు దూరంలో ఉన్న పారిశ్రామిక ప్రాంతమైన మనోహరాబాద్, నకిలీ దందాలకు అడ్డ గాని చెప్పుకోవచ్చు నకిలీ మద్యంతో మొదలుకుంటే గంజాయి వరకు ఎన్నో దందాలు కొనసాగుతూ ఉన్నాయి. అయినా అధికారుల ముందు ఈ చట్టం పనికి వస్తలేదని పలువురు వాక్యానిస్తున్నారు. ఇలాగే గాలికి వదిలేస్తే అధికారులకు చట్టాల చుట్టాలుగా మారేటట్లుగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

# డేంజర్ మూల మలుపులు




* ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా ?
* కుప్పా నగర్ వద్ద పలు ప్రమాదాలు
* ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు, మూగజీవాల మృతి
* సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ కోసం ప్రయాణికుల డిమాండ్

**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం మండలం కుప్పా నగర్ సమీపంలో ఏడు ప్రమాదకర రోడ్డు మలుపులు ఉన్నాయి. ఈ రోడ్డు మార్గం మీదుగా ఝ రాసంగం, రాయికోడ్, మునిపల్లి, వట్టిపల్లి, రేగోడు, అల్లాదుర్గ్ మండలాల ప్రజలు ప్రయాణిస్తుం టారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపో కలు సాగుతుంటాయి. మాచ్నూర్ నుంచి ఝరాసంగం వరకు రోడ్డు భవనాల శాఖ రోడ్లపై ఎలాంటి సూచిక బోర్డు గాని, స్పీడ్ బ్రేకర్లు గాని ఏర్పాటు చేయకపోవడంతో పలుమార్లు ప్రమాదా లు చోటుచేసుకుంటున్నాయి. కుప్పా నగర్ శివాజీ విగ్రహం సమీపాన ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు ప్రమాదాల్లో మృతి చెందారు. పలు మూగ జీవాలు సైతం మృతి చెందాయి. కుప్పా నగర్ శివారు లోని జట్టప్ప బావి మూల, మల్లన్న గుట్ట క్రాస్ రోడ్, శివాజీ విగ్రహం, ప్రభుత్వ పాఠశాల, హైమద్ దర్గా, గొల్ల రవి పొలం వద్ద ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ప్రమాదకరమైన మలుపుల వద్ద పలుచోట్ల స్పీడ్ బ్రేకర్ల, సూచిక బోర్డుల కోసం రోడ్ల భవనాల శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకో వడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జహీరాబాద్ నుంచి కుప్పా నగర్ మీదుగా రోడ్డు మార్గంలో ఎల్లమ్మ దేవాలయం నుంచి పోచమ్మ వాగు వరకు వాహనాలు అతివేగంగా రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కుప్పా నగర్ నుంచి మల్లన్న గట్టు, బర్దిపూర్, ఎల్గోయి వెళ్లే రహదారి మలుపులు ప్రమాదక రంగా ఉన్నాయి. అదేవిధంగా ఝరాసంగం గోలి గట్టు కింద రోడ్డు వంతెన వద్ద ఇరువైపులా రోడ్డు కుంగిపోయి ప్రమాదాలు చోటు జరుగు తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కుప్పా నగర్ గ్రామస్తులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోక చేస్తామన్నారు.

# రైతు రుణమాఫీ కాలేదు,రైతు బంధు రాలేదు

-మెదక్ జిల్లా శివ్వంపేట నిరుపేద రైతు ఆవేదన



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 05:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తనకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ కాలేదని, నాలుగు విడతల్లో రైతుబంధు కూడా రాలేదని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు జంగం సురేష్,బుధవారం నాడు మాట్లాడుతూ అన్నారు. మండల పరిధిలోని చెంది శివారులోని 319,320, 32,సర్వే నెంబర్ల లో గల తన కు,వ్యవసాయ సాగు భూమి ఒక ఎకరా,రెండు గుంటల భూమి ఉందని ఆయన తెలిపారు.కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు యధావిధిగా వచ్చిందన్నారు,రాష్ట్ర ప్రభుత్వం మారిన తర్వాత ఎన్నికల సమయంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని రైతు జంగం సురేష్ గుర్తుచేశారు.తాను స్థానికంగా ఉన్న కోఆపరేటివ్ బ్యాంకులో 2020 సంవత్సరంలో 3 8 వేల రూపాయలు,క్రాప్ లోను తీసుకోవడం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ కాకపోవడంతో వడ్డీతో సహ ఇప్పటివరకు 53000 అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం నాలుగు విడుదలుగా రుణమాఫీ చేసినప్పటికీ తనకు మాత్రం కాలేదన్నారు,నేను ఎన్నిసార్లు వ్యవసాయ శాఖ అధికారులు చుట్టూ తిరిగిన నో డాటా,అని వస్తుందని అంటున్నారని ఆయన తెలిపారు.బ్యాంకు అధికారులు కలిస్తే మేము ఏమీ చేయలేము అని,వచ్చినప్పుడు మీకు చెబుతాము అంటూ చేతులు దులుపుకుంటున్నట్లు సురేష్ అంటున్నారు.తన కు రుణమాఫీ కాకపోవడానికి కారణం తెలిపా లని,వ్యవసాయ శాఖ అధికారు లను కోరుతున్న పట్టించుకోవడంలేదని జంగం సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియాకు తెలిపారు.

# బాధిక కుటుంబాలకు అండగా నిలిచిన మహేష్ గుప్తా



* పబ్బ మహేష్ గుప్తా కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 05:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో రెండు బాధిత కుటుంబాలకు శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా అండగా నిలిచి ధైర్యం కల్పించారు. మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి యాదగిరి,అగస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది,అదేవిధంగా అదే గ్రామానికి చెందిన యు,రామ గౌడ్ కూడా మృతి చెందడం జరిగింది,వారికుటుంబ సభ్యులను పరామర్శించి బాధితులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా మహేష్ గుప్తా అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గుప్తాకు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌరె వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు సదానందం ముదిరాజ్,గ్రామ కమిటీ అధ్యక్షులు యు ,వెంకటేష్ గౌడ్,తాటి కిష్టయ్య,సత్యనారాయణ గౌడ్ ,పి నర్సింలు యాదవ్,శివరాజ్ ముదిరాజ్,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి,ప్రవీణ్ రెడ్డి,లింగంపల్లి శివయ్య, దుబ్బయ్య, డీ. నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నానో యూరియా,డీఏపీతో ఎంతో మేలు

ఇఫ్కో జిల్లా మార్కెటింగ్ మేనేజర్ చంద్రబాబు




**రాయపోల్ మార్చి 5 ప్రజా జ్యోతి :** నానో యూరియా, డీ ఏ పీ వినియోగం ద్వారా తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని ఇఫ్కో జిల్లా మార్కెటింగ్ మేనేజర్ చంద్రబాబు పేర్కొన్నారు.. రాయపోల్ మండలంలోని మంతూర్ లో నానో యూరియా, డీ ఏ పీ వినియోగంతో పొద్దు తిరుగుడు పంటను సాగు చేసిన రైతు అయ్యాలం పంట ను రైతులతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలో యూరియా, డీ ఏ పీ చల్లడం మూలంగా పూర్తి స్థాయిలో చేలుకు అందకపోవడం తో పాటు వృధా అవుతుందన్నారు.. విచక్షణ రహితంగా వాడటం మూలంగా భూసారం దెబ్బతినడం తో పాటు అనేక అనారోగ్యాలకు కారణం అవుతున్నాయన్నారు.. డ్రిప్ ద్వారా నేరుగా చేలుకు నీళ్లు, ఎరువులు చేరుతున్నట్లు, నానో యూరియా, డీ ఏ పీ లను పిచికారి చేయడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు..నానో యూరియా, డీ ఏ పీ వినియోగం ద్వారా ఆకుల ద్వారా నేరుగా చేలుకు అందుతుందన్నారు. అలాగే వీటి వినియోగం కోసం ఇఫ్కో ద్వారా డ్రోన్ లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు..నానో యూరియా, డీఏపీ లతో పాటు చీడ, పీడలు నివారణ కోసం రసాయన మందులు కలిపి పిచికారీ చేయవొచ్చన్నారు..రైతులు నానో ఉత్పత్తుల వినియోగంపై దృష్టి సారించాలన్నారు..విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడటం మూలంగా భూసారం క్షీణి స్తుందని, సేంద్రియ ఎరువులకు పెద్ద పీట వేయాలని తొగుట ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. ఇఫ్కో ఆధ్వర్యంలో నానో యూరియా, డీ ఏ పీ లతో పాటు సేంద్రియ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.ఇఫ్కో వారి సహకారంతో ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమం లో ఎఫ్ పీ సి సీఇఓ తిరుపతి రైతులు పాల్గొన్నారు..

## కంపు కొడుతున్న మురుగు కాలువలు



**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** దుర్గంధంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులు ఝరాసంగం మండల కేంద్రంలోని 8వ వార్డులో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ కాలువలో చెత్తా చెదారం నిండిపోవడంతో మురుగునీరు ప్రవహించే మార్గం లేక కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాలు బారిన పడవలసి వస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కాలనీలో నివ సించే ప్రజల ఇళ్ళ ముందు కాలువలో మురుగునీరు నిల్వఉంటున్నా అధికా రులు పట్టించుకోవడం లేదు. ఈ మురుగు కాలువ పక్కన ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉన్న విద్యార్థులు ఈ మురుగు నీరు దుర్వా సనతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండడంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతా మేమోనని ఆందోళన చెందు తున్నారు. అధికారు లు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టిపెట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారి నుంచి ఎలాంటి స్పందన కని పించడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మురుగునీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు, విద్యార్థులు కోరుతున్నారు.

## పేదల గురువు మానయ్య మృతి

* విద్యార్థుల సంతాపం

**జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యుడిగా పనిచేసిన మానయ్య సార్ (రిటైర్డ్) మంగళవారం మృతి చెందారు. సాంఘిక శాస్త్రంతో పాటు గణితం తెలుగు ఆంగ్ల భాష ఉర్దూ పై అపారమైన పరి జ్ఞానం కలిగి ఉండేవారు. ఇంగ్లీషులో ఎం.ఎ పట్టభద్రులైన మానయ్య, తెలుగు, ఉర్దూ భాష జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి నారాయణ రెడ్డి వద్ద అభ్యసించారు. దిగ్వాల్ జడ్పీ హైస్కూల్లో, ఝరాసంగం జడ్పీ హైస్కూల్లో సేవలు అందించారు. పేదల ఉపాధ్యాయులుగా పేరు పొందిన మానయ్య సార్ హాస్టల్లో చదువుతున్న పిల్లల కోసం ప్రత్యేక శ్రద్ధలు చూపించే వారు. ఆయన మార్గదర్శకంలో చదువు కున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత హూదాలలో సేవలందిస్తున్నారు. ఆయన అంత్యక్రియ లు బుధవారం ఆయన స్వగ్రామమైన మునిపల్లి మండలం పెద్దలోడిలో జరుగుతాయని బంధువులు స్నేహితులు తెలిపా రు. ఉపాధ్యాయుడు మృతికి ఝరాసంగం విద్యార్థులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

## డాక్టర్ గదరాజు చందును అభినందించిన మాజీ సీఎం కేసీఆర్

**చేర్యాల ప్రజాజ్యోతి :** కడవేరుగు గ్రామానికి చెందిన డాక్టర్ గదరాజు చందును బీఆర్ఎస్ అదినేత, మాజీ సీఎం కేసీఆర్ అభినందించారు. గదరాజు చందు ఇటీవల ఓయూ ప్రొఫెసర్ ఎం.గోనా నాయక్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలో దొమ్మర కులస్తుల సంస్కృతి, సాహిత్య పరిశీలన అంశం పై పరిశోదన పూర్తి చేసి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. సంబందిత సిద్దాంత తొలి గ్రంధాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి చందు అందజేసి పరిశోధన విషయాలను వివరించారు. అనంతరం కేసీఆర్ స్పందిస్తూ తెలంగాణ ఆదిహిందూ జాతికులాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డలపై ఉందని, గ్రామీణ ప్రాంత బిడ్డగా అరుదైన పరిశోధన జరిపిన చందును అభినందించారు. ఆయనవెంట రాళ్లబండి చందు, బొంగురం జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**యాలాల్ మే 5 ప్రజా జ్యోతి :** యాలాల మండలం తిమ్మాయి పల్లి గ్రామంలో 10లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ భీమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా తిమ్మాయిపల్లి గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సారధ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో యాలాల మండలం నియోజకవర్గంలోనే అభివృద్ధి పథంలో ముందు ఉండబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ గడిసింగాపూర్ పాఠశాలను బెంగళూరు ఎక్ స్టెప్ ఫౌండేషన్ టీం పర్యవేక్షణ





**పరిగి, మార్చి 05 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నటువంటి ఏఐ పాఠ్యాంశాలను సాంకేతికత కూడా నటువంటి విద్యను విద్యార్థులకు బోధించడానికి ఏఐ తరగతులను పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల గడి సింగాపూర్ పాఠశాలను ఎక్ స్టెప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అండ్ టీం బెంగళూరు వారు పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి బెంగళూరు ఎక్ స్టెప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనంతి అండ్ టీం వారు మాట్లాడుతూ ఎంతో ఉపయోగకరమైన ఏఐ విద్యను అందించడానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నటువంటి విద్య బాగా ఉందని... విద్యార్థులు బాగా నేర్చుకుంటున్నట్లు గమనించామని చెప్పారు. వికారాబాద్ జిల్లా విద్యాధికారి మతి రేణుక దేవి కూడా పాల్గొని ఏఐ పాఠ్యాంశాలను విద్యార్థులు బాగా నేర్చుకొని మంచి సాంకేతికత కూడా నటువంటి విలువైన పాఠ్యాంశాలను, అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఏఐ తరగతులను బోధించడానికి ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి గోపాల్, ఏఎం. ఓరామ్ మస్తాన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

- సైన్స్ మేళాలో వాటర్ ప్యూరిఫికేషన్‌లో ఎంపీపీఎస్ కుపన్ కోట్ మొదటి బహుమతి



**బషీరాబాద్ మార్చి 05 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం జడ్పిహెచ్ఎస్ గొట్టిగా( ఖుర్ధా) పాఠశాలలో బుధవారం రోజు సైన్స్ దినోత్సవ ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా పాఠశాల సముదాయంలోఉన్న ప్రాథమిక పాఠశాల సహకారంతో సైన్స్ మేళా నిర్వహించడం జరిగింది ,సైన్స్ మేళాలోఎంపీపీఎస్ కుపన్ కోట్ పాఠశాల వాటర్ ప్యూరిఫికేషన్ (నీటి శుద్ధీకరణ)ప్రాజెక్ట్ వర్క్ లో మొదటి బహుమతి వచ్చిన సందర్భంగా బషీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ పాఠశాల హెచ్ఎం ఎండి మౌలానా, ఉపాధ్యాయులు శ్రీనివాస్ లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





టీజీవో భవన్లో ఈరోజు టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఉమెన్స్ డే వాల్ పోస్టర్ 2025 విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ మరియు బి శ్యాం అసోసి ప్రెసిడెంట్ కార్యక్రమం అధ్యక్షత వహిస్తున్న ఎం బి కృష్ణ యాదవ్ .కార్యదర్శి ఏమే ఖాదర్. అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న. టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని జిల్లా మహిళా విభాగాన్ని ఈరోజు ప్రకటించిన ఏలూరు శ్రీనివాసరావు గారు.హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్ గా శ్రీమతి ఇంజులారెడ్డి. కన్వీనర్‌గా %ఈజీ%సునీత జోషి. వైస్ చైర్ పర్సన్ గా చంద్రజ్యోతి. కేపీ జయ. నీరజారెడ్డి. కోకన్వీనర్‌గా %ఈజీ%అమరావతి యాదవ్. జి పావని. ట్రెజరర్ గా వందన. ఎగ్జిట్ మెంబర్గా స్రవంతి. ఇందిరా..పరమేశ్వర్ రెడ్డి. జి వెంకటేశ్వర్లు. శోకతు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు తదితరులు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- ఈ నేల 7న మండల కేంద్రాల వద్ద నిరసన ధర్నాలు చేస్తాం
- కార్మిక సంఘం నాయకుడు శ్రీనివాస్



**తాండూర్ మార్చ్ 5 ప్రజా జ్యోతి :** తెలంగాణ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న మండల కార్యాలయాల ముందు నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ కూడ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం కింద రూ 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి నెల వేతనాలు ఖాతాలకు బదిలీ చేయాలన్నారు. ఇదివరకు రావాల్సిన పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించకపోతే దశలవారీగా ఆందోళన పోరాటాలకు సన్నద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా, పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించాలని కోరారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ప్రతి కార్మికుడికి ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అలాగే ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వమే నేరుగా కార్మికుల ఖాతాలకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు వెంకట్రాములు అంజిలప్ప, ప్రేమ్ కుమార్, లక్ష్మి, సత్యమ్మ, భీమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 05(ప్రజా జ్యోతి) :** ప్రతి విద్యార్థి జీవితంలో జన్మనిచ్చిన తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని తండ్రి తన రక్తాన్ని చెమటగా మార్చి తమ పిల్లలను పెంచి పోషిస్తాడని, ఇంటిలో తల్లి సంసార బాధ్యతలను చక్కబెడుతూ తమ పిల్లలకు ఆలనా పాలన అందించి పెంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని, తల్లిదండ్రుల గొప్పదనాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి వారికి తమ వంతు అండదండలు అందించి వారి సేవలో తరించాలని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ విద్యార్థులకు హితబోధ చేశారు.స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా కేశవపురి బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులపై గౌరవ మర్యాదలు పెంపొందించేలా పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు పాదపూజ నిర్వహించి తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు.చదువుతో పాటు ఆటపాటల్లో విద్యార్థులను ముందు వరసలో నిలుపుతూ పాదపూజ అనే ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ కుటుంబంలో సంతోషాలు వెల్లివిరిసిన రోజే పాఠశాలలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుపై శ్రద్ధ చూపిస్తారన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు అందించే విలువైన సలహాలు సూచనలు విద్యార్థులు పాటిస్తూవారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు కుటుంబ సంబంధాల యొక్క గొప్పదనాన్ని తెలియజేసేం దుకు తాము ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి విద్యార్థులకు పలు విలువైన సలహాలు సూచనలు అందజేశారు. తమ విలువైన సమయాన్ని వెచ్చించి పాదపూజ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి అకాడమిక్ డీన్ అలీ అహ్మద్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ ఇన్చార్జ్ కవిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మాలతి, ఏవో శేఖర్,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే

- రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి • కుత్బుల్లాపూర్‌లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



**కుత్బుల్లాపూర్, మార్చి 5(ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్‌గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..., తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, దప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## "కైసర్ నగర్"లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి :** 125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ నందు 22 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయం నందు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గాజులరామారం పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా వారికి ఎమ్మెల్యే శాలువా కప్పి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, బోయిని మహేష్, ఇమ్రాన్ బేగ్, హమీద్, మసూద్, ఆతీఫ్, సాయిబాబా, అజయ్, నయీం, శివ నాయక్, ఆసిఫ్, ప్రసాద్, సౌండ్ శేఖర్, చంద్రశేఖర్ గౌడ్, సాయి చంద్, మహిళా నాయకురాలు మామి, కైసర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాపునగర్‌లో సీసీ రోడ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపు నగర్‌లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 24,50,000 రూ మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య, ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్, మల్లికార్జున్ రావు, బాపు నగర్ కాలనీ అధ్యక్షులు జగదీష్ గౌడ్, డివిజన్ నాయకులు ఎండీ. జాకీర్, రాధాకృష్ణ, ఖయుమ్, ప్రదీప్, రాజు గౌడ్ మహిళ నాయకురాలు ఏ -బ్లాక్ ప్రధాన కార్యదర్శి అశ్విని, డివిజన్ మహిళ అధ్యక్షురాలు సుజాత మరియు జ్యోతి, లత, సంగీత, మమత, హైమావతి రెడ్డి, సంగమ్మ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహాదేవపురం కమలమ్మ నగర్‌లో సిసి రోడ్లు మంజూరైన కాలనిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ మహాదేవపురం కమలమ్మ కాలనీ నివాసుల విన్నపం మేరకు 60 లక్షలతో సిసి రోడ్లు మంజూరైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆయా కాలనీలలో పర్యటించడం జరిగింది..అనంతరం కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...మహాదేవపురం కమలమ్మ కాలనీవాసుల కల నెరవేరింది.అన్నారు..నియోజకవర్గం అన్ని డివిజన్ల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. కమలమ్మ కాలనీ వాసుల తరుపున ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవరావు,రమణారెడ్డి,శ్రీనివాసరావు, రామచంద్ర రెడ్డి, దిలీప్, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,నవీన్ రావ్, కోటేశ్వరరావు, భాస్కర్, కాంతారావు, నారాయణరెడ్డి, విజయ్, రాజిరెడ్డి, రామకృష్ణ, నాగరాజు, సింహాచలం,మల్లేష్, పార్థసారథి, కృష్ణతో పాటు మహాదేవపురం, కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం

- యల్.ఆర్.యస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం



**కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి :** యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75? శాతం డబ్బులు కట్టిఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయిని ఆన్ లైన్ లో చూపిస్తుంది తద్వారా క్రయ విక్రయా దారులు అయోమయంలో పడ్డారు ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమాన పడుతున్నారు కావున ఇట్టి విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

## పిఠాపురంలో జరుగు జనసేన ఆవిర్భావ వేడుకులను విజయవంతం చేయాలి

- తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులు



**కూకట్ పల్లి, మార్చి 05 (ప్రజా జ్యోతి) :** మార్చి 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల నాయకులు, నియోజకవర్గం నేతలు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కోరారు. దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు.

14వ తేదీన జనసేన నేతలు భారీ ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ హోదాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభ ఇది అని చిత్రాడ సభ వేదికగా పార్టీకి సంబంధించిన పలు అంశాలను అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ సూచనలు చేయనున్నారని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు సైతం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధారం రాజలింగం, ప్రచార కమిటీ కన్వీనర్ సాగర్, రాంతాలూరి, వీర మహిళ అధ్యక్షురాలు కావ్య మండపాక, శిరీష, వివిధ జిల్లాల కోఆర్డినేటర్స్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గురు రావిదాస్ మహారాజ్ 640 జయంతి ఉత్సవాలు

చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్




**బాలానగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లాల్ బహదూర్ శాస్త్రి నగర్ లో సేవాలాల్ మొచ్చి సంఘం ఆధ్వర్యంలో సంత్ గురు రావిదాస్ మహారాజ్ 640 జయంతి వేడుకలూ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం పెద్దలు లక్ష్మణ్, సంతోష్, సంజీవ్, జయ ప్రకాష్, గౌస్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలల్లో రిటైర్మెంట్ కావాల్సిన ఎస్ ఐ ఏసీబి వలలో..

కోరుట్ల మార్చి 05,ప్రజాజ్యోతి ప్రతినిధి

మరో నాలుగు నెలల్లో పదవి విరమణ పొందాల్సిన పోలీసు అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కాడు. జగిత్యాల జిల్లా ,కోరుట్ల లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన



వివరాలు ఇలా ఉన్నాయి. గేమింగ్ యాక్టులో దొరికిన వ్యక్తికి బిఎన్ఎస్ యాక్టు 35 ద్వారా నోటీసులు ఇవ్వడానికి రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా కోరుట్ల ఎస్సై రూపావత్ శంకర్ (60) ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కోరుట్ల మండలంలోని జోగినపల్లి శివార్లలో జూదం ఆడుతున్న సమాచారం అందుకున్న స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేయగా వారిలో ఒకరికి నోటీసు ఇవ్వడానికి లంచం అడగడంతో బాధితుడు ఏసీబీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఏసీబీ అధికారులు బుధవారం ఎస్సై శంకర్ రూ. 5వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కెమికల్ టెస్ట్ పరీక్షలో కూడా నిర్ధారణ కావడంతో ఎస్సైని అరెస్ట్ చేసి కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరు పర్చనున్నారు. మరో నాలుగు నెలల్లో రిటైర్ కావాల్సిన ఎస్సై శంకర్ ఏసీబీకి ట్రాప్ కావడంతో అతనికి రావల్సిన బెనిఫిట్స్ వచ్చే అవకాశం ఉండకపోగా ఏసీబీ కేసు విచారణను ఎదుర్కోవల్సి ఉంటుంది. ఏసీబీ కేసు కావడంతో అతనికి వెంటనే బెయిల్ కూడా వచ్చే అవకాశం ఉండదు. దీంతో పదవి విరమణ పొందే సమయంలో ఆయన జైలు జీవితం గడపాల్సిన దుస్థితి ఎదురైంది.

## ఘనంగా దుర్గామాత ఆలయ వార్షికోత్సవాలు

### హాజరైన సింగరేణి డైరెక్టర్

గోదావరిఖని , మార్చి 5 (ప్రజాజ్యోతి)

గోదావరిఖని 18మెగా వాట్స్ పవర్ హౌజ్,సివిల్ డిపార్ట్ మెంట్ వద్ద గల దుర్గామాత ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆలయంలో దుర్గాదేవి ఉత్సవ విగ్రహ చర ప్రతిష్టపన,అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు,అర్జీ1జియం



డి.లలిత్ కుమార్ హాజరై అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పుజలు చేశారు.అమ్మ వారి కృప కటాక్షాలు అందరిపైఉండాలని,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలని,కంపెని నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాదించాలని దుర్గామాత ను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు,కిరణ్ బాబు,శివ నారయణ,జితేందర్ సింగ్,కిరణ్ రాజ్ కుమార్,వర ప్రసాద్,వీరా రెడ్డి ఆలయ కమిటి సభ్యులు,రీజియనల్ అనలిటికల్ ల్యాబోరేటరి,ఎక్స్ ప్లోరేషన్,సివిల్ డిపార్ట్ మెంట్ల ఉద్యోగులు పాల్గొన్నారు.


## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

### ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు /ఉర్దూ/హిందీ పరీక్షకు (96%) మంది విద్యార్థులు హాజరు

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మార్చి-05:

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ



పరీక్షకు (5341) మంది హాజరు కావాల్సి ఉండగా, (5154)మంది హాజరు కాగా,(187) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## రామాలయం హుండీ ఆదాయం లెక్కింపు

జమ్మికుంట, మార్చి5, ( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో ఆగస్టు నెల నుండి ఫిబ్రవరి వరకు హుండీలో వేసిన ఆదాయం లెక్కింపు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె సుధాకర్ తెలిపారు.. కరీంనగర్ జిల్లా దేవాదాయ పరిశీలకులు పి.సత్యనారాయణ హాజరయ్యారు.. హుండీ ఆదాయం 7నెలలకు గాను 5,45,847 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.. ఈ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# నేటి నుండి వెదురుగట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చొప్పదండి మార్చి 5 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో ప్రతి యేడు లాగా ఈయేడు కూడా శ్రీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం అయి ఈనెల 15 వరకు అంగ రంగ వైభవంగా జరుగనున్నాయి . ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు . శ్రీ క్రోధి నామ సంవత్సర పాల్గుణ శు: సప్తమి 6 వ తేది గురువారం నుండి అధ్యయన ఉత్సవముతో ప్రారంభించి పాల్గుణ బ: పాడ్యమి ఈ నెల 15 వ తేదీ శనివారం వరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగనున్నాయి. 6 వ తేదీ గురువారం సాయంత్రం 7 గంటలకుఅధ్యాయనోత్సవము (తోళ్లక్కం) తో ప్రారంభ%శీ% అవుతాయి. ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ, 7 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము,తీర్థప్రసాద వితరణ, 8 వ తేదీ శనివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు సాయంత్రం 7 గంటల నుండి ద్రావిడ వేద ప్రబంధ పారాయణము, (శాత్తుమర) పరమపదోత్సవము తీర్థ ప్రసాద వితరణ,9 వ తేదీ ఆదివారం రోజున ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు సేవా కాలము తీర్థప్రసాద వితరణ సాయంత్రం 7 గంటల లకు శ్రీ స్వామి వారి ఎదురుకోలు తదనంతరము తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.10 వ తేదీ



సోమవారం రోజున ఉదయం విష్వక్సేనారాధన,11-35లకు ధ్వజారోహణ,అంకురారోపణ,సాయంత్రం 4 గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం,సాయంత్రం 7 గంటలకు అగ్నిప్రతిష్ట, స్థాలిపాకం హెూమము,బలిహారణ, తీర్థప్రసాద వితరణ,11 వ తేదీ మంగళవారం రోజున ఉదయం 8గంటల నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ,12 వ తేదీ బుధవారం రోజున ఉదయం 8 గంటలకు నుండి సేవాకాలము, నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7 గంటలకు నిత్యహెూమము, బలిహారణ, తీర్థప్రసాద వితరణ,13 వ తేదీ గురువారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ సాయంత్రం 4 గంటల నుండి పులిగుట్ట రామస్వామి వద్దకు "శకటోత్సవము" (బండ్లు తిరుగుట) రాత్రి బలిహరణ, తీర్థప్రసాద వితరణ,14 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 7 గంటలకు సేవాకాలం నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 7గ0 లక దీపాలంకరణ,నిత్యహెూమం,బలిహారణ తీర్థప్రసాద వితరణ,15 వ తేదీ శనివారం రోజున ఉదయం 6 గంటల నుండిసేవాకాలము, పారాయణము,రథహెూమము, రథబలి,రథోత్సవము, మధ్యాహ్నం2 గంటల నుండి శేషహెూమము ,మహాపూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాద వితరణ సాయంత్రం 7 గంటల నుండి ద్వాదశారాధన, పుష్పయాగం,(నాకబలి),నవ్తహావరణము, గ్రామబలి,ఏకాంతసేవా, తీర్థప్రసాద వితరణ పండిత సన్మానం తదితర కార్యకమం తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు.



## మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26,000 ఇస్తామని, తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 15నెలలు గడిచిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని , అదేవిధంగా సుల్తానాబాద్ మున్సి పాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 3 సంవత్సరాల సబ్బులు,బట్టలు,చెప్పులు,నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సంస్థలకు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం అందడం లేదని, పిఎఫ్ డబ్బులు లోన్ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయా సంస్థలకు చెల్లించవలసిన డబ్బులు మున్సిపల్ అధికారులు వెంటనే చెల్లించాలని , పెరిగిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోస%శీ% మార్చ్ 6న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు న్యాతరి రమేష్, మల్లేష్, సురేష్, లక్ష్మణ్, రామ్మూర్తి, లక్ష్మి, శ్రీనివాస్, మధు, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ తో పేద ప్రజల సొంతింటి కళ నేరవేరబోతుంది..

- పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు...
- నియోజకవర్గానికి నాలుగు సంవత్సరాలల్లో 14 వేల ఇండ్లు..
- లబ్ధిదారులు ఎవరు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోకూడదు..
- కాంగ్రెస్ సర్కార్ లో దళారి వ్యవస్థకు తావు లేదు..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి): మార్చి 5:

ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో బుధవారం రోజున ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి పెద్దపల్లి శాసనసభ్యులు





చింతకుంట విజయరమణ రావు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని దాని కింద ఆ గ్రామానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా ఓదెల మండలంలోని శానగొండ గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.

ఈ గ్రామంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయి అన్నారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒక్కో సంవత్సరానికి 3500 చొప్పున 14వేల ఇండ్లు ఈ నియోజకవర్గనికి మంజూరు చేసే అవకాశం ఉందని అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుందన్నారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పది సంవత్సరాలు పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా ఇల్లు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గతంలో కట్టిన ఇండ్లకు గాని ఎలాంటి బిల్లులు ప్రభుత్వం ఇవ్వదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా కొత్తగా కట్టిన ఇండ్లను యాప్ ద్వారా ప్రభుత్వం పరిశీలించి ఇంటికి దశల వారీగా మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారు ఎవరైనా మిమ్ములను ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు నేరుగా ఫోన్ చేయాలని ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని ఎమ్మెల్యే పకడ్బందీగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూలప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్,రెడ్డి రజినీకాంత్,ఆకుల మహేందర్,అక్కం రమేష్,మనోహర్ రావు,రంగు శంకర్, చొక్కారావు, సమ్మి రెడ్డి, అరెల్లి శివాజీ గౌడ్,అశోక్,నంద్రా తిరుపతి, జీల తిరుపతి, ఐలయ్య, కుమార్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -05:

ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31 2025 నాటికి 90 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షలనంతరం చేయబడుతుందని అన్నారు ఆసక్తి , అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలన

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎన్ ఎన్ ఎస్-2023 అమలు**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 5: గోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల , రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు



జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ఓ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ ను జయప్రదం చేయాలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.జై కిషన్ ఓఝూ

గోదావరిఖని , మార్చి 5 (ప్రజాజ్యోతి)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వికసిత్ భారత్ ను జయప్రదం చేయాలని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.జై కిషన్ ఓఝూ విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని డిగ్రీ కళాశాలలో



జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు.మై భారత్ పోర్టల్ లో ఒక నిముషం నిడివి గల వీడియో అప్లోడు చేసి పేరు నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు.కేంద్ర యువజన సర్విస్ వారు దేశ వ్యాప్తంగా 300 కాలేజీలకు బాధ్యత అప్పగించినట్లు చెప్పారు.2024-25 విద్యా సంవత్సరానికి ఉద్దేశించిన జిల్లా స్థాయి (పెద్దపల్లి,మంచిర్యాల) వికసిత్ జాతీయ యూత్ పార్లమెంటు-2025 కార్యక్రమంలో యువత అధిక సంఖ్యలో పేరు నమోదు చేసుకోవాలని,జాతీయ యువ పార్లమెంటు-2025 నిర్వహణ లో మొదటి దశ జిల్లా స్థాయి పోటీలో పాల్గొనేందుకు పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు పాలు పంచుకోవాలని,జాతీయ యువ పార్లమెంట్-2025 కార్యక్రమం పై అవహగహన కల్పించడానికి అధ్యాపకులతో కూడిన రెండు ప్రచార బృందాలను ఏర్పాటు చేశామని,నోడల్ జిల్లా పెద్దపల్లి పరిధిలో ఒక జెఎన్ టియు కాలేజీ,ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ, ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ,ఒక యూనివర్సిటీ పిజి కాలేజీ,మూడు ప్రభుత్వ డిగ్రీ కోలేజీలు,ఏడు ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లని కలుపుకొని మొత్తం 14 కళాశాలల విద్యార్థులను కలిసి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి డా.యం.నరేష్ బృందాన్ని నియమించినట్లు వెల్లడించారు.అసోసియేట్ జిల్లా మంచిర్యాల పరిధిలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ,ఒక గురుకుల డిగ్రీ కాలేజీ, నాలుగు ప్రభుత్వ డిగ్రీ కోలేజీలు,దాదాపు ఏడు ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లని కలుపుకొని మొత్తం 13 కాలేజీల విద్యార్థులను కలిసి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి లెఫ్ట్ నెంట్ బి.తిరుపతి బృందాన్ని కూడా నియమించాని,రెండు ప్రచార బృందాలు వారికి చూపించిన కాలేజీలను సందర్శించాలని,వికసిత్ భారత్ జాతీయ యూత్ పార్లమెంటు-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి కావలసిన అర్హతలు (18-25 సంవత్సరాలు),మై భారత్ పోర్టల్ లో ఈ నెల 9లోపు నమోదు చేసుకోవాలని,జిల్లా స్థాయిలో పాల్గొనడానికి ఎంత మందిని సెలెక్ట్ చేస్తారు (150 మంది) అందులో నుండి రాష్ట్ర స్థాయికి ఎంత మందిని (10 మంది) సెలెక్ట్ చేస్తారో వివరించారు,జిల్లా స్థాయి పోటీలు మార్చి16,17వ తేదీలలో రెండు రోజుల పాటుజరుగుతాయని,నమోదు కోసం 8341999701 (డా.యం. నరేష్, ఎన్ఎస్ఎస్.పీవో),73868 62488 (డా.డి.కిరణ్మయి,ఎన్ఎస్ఎస్.పీవో),94405 87441(ఎన్ సీసీ ఆఫీసర్ బి.తిరుపతి) నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు,వాల్ పోస్టర్లు,బ్యానర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఏ.సాంబశివ రావు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధవారం





రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ కంటి చూపును మెరుగుపరచుకోవడం, అలాగే కంటి చూపు సరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈనెల 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్సర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగపాఠకులకు బాసటగా సిఐ.శ్రీనివాస చారి

### స్టడీ చైర్స్, వాటర్ కూలర్ వితరణ.

కూసుమంచి మార్చి 05 ప్రజా జ్యోతి
కూసుమంచి మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో నిత్యం చదువరులు వచ్చి వార్త పత్రికలు పుస్తక పఠనం చేస్తూ ఉంటారు.నిరుద్యోగులు పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం నుండి సాయత్రం వరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో సన్నద్ధమౌతు ఉంటారు. నిరుద్యోగ పాఠకులకు పలు పోటీ పరిక్షలకు సన్నద్ధమవుతున్న







విద్యార్థులకు బాసటగా హైదరాబాద్లో సుల్తాన్ బజార్, కోటి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గావిధులునిర్వహిస్తున్నసోమవరపు.శ్రీనివాసాచారి నిలిచారు.కూసుమంచి గ్రామంలో బాల్యం నుండి డిగ్రీ వరకు చదువుకున్న అయన ప్రస్తుతం పోలీసు డిపార్ట్మెంట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సుల్తాన్ బజార్ కోటి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఇక్కడ గ్రందాలయంలో పలు పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న యువతకు గతంలో మేము సైతం అనే సామాజిక మాధ్యమ గ్రూపు నుండి పలు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న యువత ముందుకు వచ్చి సుమారు లక్ష రూపాయల విలువగల పోటీ పరీక్షలకు చెందిన పుస్తకాలు, స్టడీచైర్లు ఇప్పించారు. కాగా ప్రస్తుతం స్టడీ చైర్లు కొన్ని శిదిలావస్తకు చేరడం, సరిపోను లేకపోవడంతో సామజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న సిఐ శ్రీనివాసా చారి తక్షణమే స్పందించి సుమారు 25000 రూపాయల విలువగల స్టడీచైర్లు,ప్యాడ్ లు లైబ్రరీయన్ లలిత సమక్షంలో అందజేశారు.అంతేగాక మరో మూడు రోజుల్లో పోటీ పరీక్షలకు చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ కూలర్ ను కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు .దీనితో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత, గ్రామస్థులు, పలువురు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసాచారి మాట్లాడుతూ,ఇదే గ్రంథాలయంలో ,స్థానిక ఉన్నత పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిఆసక్తి ఉన్న విద్యార్థులకు సదుపాయాలు మేము సైతం కూసుమంచి యువత తరపున అందించటం సంతోషంగా ఉంది అని చదివే అభిరుచి కష్టపడే మనస్తత్వం ఉన్న విద్యార్థులకు చేయూత ఇవ్వటం బాధ్యత అని తెలిపారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న పశువుల పట్టివేత



టేకులపల్లి, మార్చి 05,ప్రజాజ్యోతి : పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు బుధవారం ఉదయం 6 గంటల సమయంలో పట్టుకున్నారు. ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్ 04 యు డి 18 37 నెంబర్ గల అశోక్ లేలాండ్ ట్రాలీలో అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు కోడెదూడలు ఉన్నట్లు గుర్తించి, వాటిని స్వాధీన పరుచుకొని, పాల్వంచ అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి అప్పగించారు. అక్రమంగా తరలిస్తున్న పశువులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం గడిపేలా కృషి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### దివ్యాంగులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### ప్రతి మండల కార్యాలయంలో దివ్యాంగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు

### యు.డి.ఐ.డి. పొందే విధానంపై దివ్యాంగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
జిల్లాలో దివ్యాంగులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా కృషి చేస్తున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (%ఖఆ×ఆ%) పొందే విధానంపై దివ్యాంగులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో




జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులందరికి హక్కులు కల్పించే చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను పూర్తి స్థాయిలో తెలుసుకొని చర్చ పెట్టుకోవాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమంలో దివ్యాంగులకు రిజర్వేషన్ లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉపాధి శాఖ సమన్వయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేక ఎంప్లాయి మెంట్ ఎక్స్ చెంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ చెంజ్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలలో దివ్యాంగులకు అనువైన ఉపాధి లభించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన నూతనంగా నియమించబడే డేటాఎంట్రీ ఆపరేటర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవనం గడిపే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. దివ్యాంగులను ఎగతాళి చేసిన, చిన్న చూపు చూసిన, దాడులు చేసినా చట్ట ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని, వెంటనే సంబంధిత మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

దివ్యాంగుల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో దివ్యాంగుల సమన్వయ కమిటీని పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా దివ్యాంగులకు ఉన్న వాట్సాప్ గ్రూపు లలో ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ప్రతి నెలా దివ్యాంగులతో సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కార పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసే స్త్రీ టీ షాపు లలో దివ్యాంగ మహిళలకు 50 శాతం కేటాయించాలని నిర్ణయించామని అన్నారు. అక్టోబర్ 31, 2023 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపి యూ.డి.ఐ.డి కార్డులను సిద్ధం చేశామని, వీటిని త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. 1 నవంబర్, 2023 నుంచి ఫిబ్రవరి 28, 2025 వరకు నూతనంగా జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల వివరాలను పంపి వారికి కూడా యూ.డి.ఐ.డీ కార్డులు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు.నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఫోన్ నెంబర్, అడ్రస్ సరిగా నమోదు చేయాలని, యూ.డి.ఐ.డి. కార్డులు నేరుగా స్పీడ్ పోస్ట్ ద్వారా ఇంటికి చేరుతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న



వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరెట్ చేస్తామని అన్నారు.యూ.డి.ఐ.డి. పోర్టల్ లో కొత్త వ్యాధులను కూడా చేర్చడం జరిగిందని అన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత మన ఫోన్ కు మెడికల్ క్యాంపు సమాచారం మెసెజ్ ద్వారా అందుతుందని, ఖమ్మం జిల్లాలోని దివ్యాంగులకు నేరుగా ఫోన్ చేసి ఏ ఏ పత్రాలు తీసుకొని రావాలోసమాచారం అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని అన్నారు.మెడికల్ క్యాంపులో వైకల్యం నిర్ధారించిన తర్వాత సదరు వివరాలను వైద్యులచే ధృవీకరించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసి యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లలో కొన్నింటిలో వైద్యుల సంతకాలు మిస్ కావడం వల్ల దివ్యాంగులు ఇబ్బందులు గురవుతున్నారని తెలుపగా, వాటికి కూడా యూ.డి.ఐ.డి. కార్డు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఖమ్మం జిల్లాలోని షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో దివ్యాంగుల కోసం తప్పనిసరిగా ర్యాంప్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. సదరం సర్టిఫికెట్లలో ఉన్న తప్పుల సవరణకు అవకాశం మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వైకల్య నిర్ధారణ అంశంలో పరికరాలను ఉపయోగించి సరైన సర్టిఫికెట్లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డుల కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి. జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ అవగాహన సదస్సులో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిఇఓ సోమశేఖర శర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...!

### మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి

### ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి

### ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్ లుగా విభజించబడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉ ందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా



ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.

## కామ్రేడ్ రవన్న వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ..

టేకులపల్లి, మార్చి05, ప్రజాజ్యోతి :
సిపిఐ ఎంఎల్ కేంద్ర నాయకులు కామ్రేడ్ రవన్న( రాయల సుభాష్ చంద్రబోస్) 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని



రైతు కూలి సంఘం అధ్యక్షులు ఎట్టి నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్తి వెంకటేశ్వర్లు, భూక్య హర్జ్య హాజరై వారు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న భారతదేశంలో ను విప్లవాల ప్రభంజనం వీచిన కాలం లో దేశంలో నక్సల్బరీ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యామ్నాయ పోరాట పంథా ను నిర్మాణాన్ని ఎజెండా గా మన ముందుకు తీసుకు వెళ్లాడంలో చాల కీలక భూమిక పోషించి ఉప్పెన లా ఎగిసే పోరాటాల్లో విద్యార్థులను,యువకులకు అగ్ర భాగాన నిలిపారు. కామ్రేడ్ రవన్న చారుమజుందార్ రాజకీయాలతో ప్రభావితమైన తన డిగ్రీ మూడువ సంవత్సరం చదువుని వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడు కామ్రేడ్ రవన్న అప్పటి నుండి 2016 మార్చి 9 న తను తుది శ్వాస వదిలే వరకు 47 సంవత్సరాలు కఠిన రహస్య జీవితాన్ని కొనసాగించాడని వారు అన్నారు. భారత విప్లవోద్యమంలో అనేక మంది విప్లవ వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారు. అలాంటివారి గొప్ప ఆశయాలను సాధించే వరకు మనమంతా అవిరామరంగా పోరాడాలని అని అన్నారు వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలి అన్నారు. మార్చి 11 న ఖమ్మం పట్టణంలో జరిగే కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభ ను విజయవంతం చేయాలని ఈ సభ ముఖ్య వక్తలు గా న్యూడేమొక్రసి కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాధినేని. వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు పి. ప్రసాద్, గౌని. ఐల్లయ్య,ఆవునూరి. మధు, యం. శ్రీనివాస్, ఝాన్సీ,వి. కోటేశ్వరరావు, బండారి. ఐల్లయ్య, నాగన్న, తదితరులు ప్రసంగిస్తారని అని కానుక ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు అందరు పెద్ద సంఖ్యలో హాజరై కామ్రేడ్ రవన్న వర్ధంతి సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడేమొక్రసి టేకులపల్లి మండల నాయకులు భూక్య. నర్సింగ్, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, పూనెం. సమ్మయ్య, మేకల.వినోద్, బోడ. మంచా, మంగీలాల్,కిర్య, బాలు, శంకర్, రామస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రంలో డీఎస్పీ తనిఖీలు

టేకులపల్లి,మార్చి 05,ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం



టేకులపల్లి మండలంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు పక్కద్భందీగా జరిగే విధంగా చూసుకోవాలని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ పోలీసు సిబ్బందికి, కళాశాల సిబ్బందికి సూచించారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### జమ్మికుంట లో 3 పరీక్ష కేంద్రాలు
### పరీక్షకు హాజరైన విద్యార్థులు 698

జమ్మికుంట, మార్చి5,( ప్రజాజ్యోతి ) :
తెలంగాణ ఇంటర్ బోర్డు నిర్వహించే మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం జమ్మికుంట పట్టణంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.. ఇంటర్మీడియెట్ మొదటి



సంవత్సరం లో మొత్తం 768 విద్యార్థులు కాగా అందులో జనరల్ 458, ఒకేషనల్ 310 మంది కి మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో స్రవంతి జూనియర్ కళాశాలలో 201 మంది విద్యార్థులకు 06 విద్యార్థులు గైర్హాజరు కాగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 257 మంది గాను 18మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, కాకతీయ జూనియర్ కళాశాలలో 310 మంది గాను 46 మంది గైర్హాజరు అయినట్లు ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్లు తెలిపారు.

## మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

### డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 5:
పెద్దపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో బుధవారం మెడికల్ అండ్ హెల్త్



గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ 2025 డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరామ్ , డాక్టర్ వాణిశ్రీ , డాక్టర్ సుధాకర్ రెడ్డి , డాక్టర్ రాజమౌళి రాష్ట్ర శాఖ నుండి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి బి దేవి సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ , తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు కే రమేష్ బి సాలమ్మ దయామణి గ కలిముద్దీన్ సువార్త సరస్వతి షీలా రాణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా?

మొదటిపేజీ తరువాయి..

'తెలంగాణకు మోడీ 7 జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆల్రెడీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుండా పోయిందని అనినారు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలించడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. 'మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జారుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోడీతో మంచిగా ఉంటాడు. ట్రంప్ లాంటి వ్యక్తే మోడీతో మంచిగున్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. రాహుల్ గ్రహాంతరవాసి. సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

## ఫలించిన హరీశ్‌రావు ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.



# కలెక్టరేట్ లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం
### సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
కలెక్టరేట్ కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# గోవధ ఆపేది ఎవరు?

### యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

టేకులపల్లి,మార్చి 05, ప్రజాజ్యోతి :
గోవధ ఆపేది ఎవరు అని ప్రజలు అడుగుతూ నోరు లేని మూగజీవాలు. మనందరికీ ఎంతో మేలు చేస్తాయి.. తప్ప హాని చేయవు. కానీ.. కొందరు అక్రమ వ్యాపారులు కర్కశంగా కబేళాలకు తరలిస్తూ వాటి రక్తపుమాంసాలతో కాసులు గడిస్తున్నారు. ఈ దందా అందరికీ తెలుసు. కానీ ఎవరూ అడ్డుకోరు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో పశువులను తరలిస్తున్నారు. అదీ కూడా మానవత్వం లేకుండా కుక్కి కుక్కి





మరీ రవాణా చేస్తున్నారు. సంతలో రైతులు, పశుపోషకులు మాత్రమే తమ అవసరాల నిమిత్తం ఆవులు, బర్రెలు, ఎద్దులు, దూడలను విక్రయించేందుకు సంతలకు రైతులు వస్తుంటారు. గో మాంసం అమ్ముకునే వారు ఇదే అదునుగా చూసుకొని అతి తక్కువ రేట్లతో కొని కబేలాలకు పంపిచ్చుకుంటూ అధిక రాబడి పొందుతున్నారని హిందూ ప్రజలు ఆరోపిస్తున్నారు. హిందూదేశంలో హిందువులు కొలిచే గోవును,గో మాంసం దందా నిర్వహించే వారు ఇష్టం వచ్చినట్లుగా కొన్ని మాంసాన్ని అమ్మి లక్షల కోట్లను వెనకేసుకుంటున్నారు అని హిందూ బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రాంతాల నుంచి మినీ వ్యాన్లలో ఒక్కో దాంట్లో 10నుంచి 12వరకు మూగజీవాలను రవాణా చేస్తున్నారు. మూగజీవాలను వాహనాల్లో కుక్కి, పడుకోబెట్టి పైన టార్పాలిన్ కవర్లు కప్పి హైదరాబాద్, కోదాడ, సూర్యాపేట, పండితపురంకు వందల కిలోమీటర్లు తరలిస్తుండడం వల్ల పశువులు ఊపిరాడక, గాయాల బారిన పడి మరణిస్తున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. దొరికితే దొంగ దొరకకపోతే దొర అనే సామెత మనం వింటూనే ఉంటాం. దొంగతనం చేసి పట్టుపడితే మనం దొంగగా పరిగణిస్తాం. అదే దొంగతనం చేసి పట్టు పడకపోతే ఎవరికీ తెలియదు అనే లాగా వుంది. అక్రమంగా పశువుల్ని తరలిస్తున్న ముఠాలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్న పశువుల అక్రమ రవాణా మాత్రం ఇప్పటికీ ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### నిబంధనలను తుంగలో తొక్కి

పశువుల రవాణా, క్రయవిక్రయాలపై కేంద్రం పలు నిబంధనలు విధించింది. సంతల్లోని విక్రయానికి ఎన్ని పశువులు, ఎక్కడెక్కడి నుంచి వచ్చాయన్న విషయాలను రికార్డుల్లో రాయాలి. పశువైద్యాధికారులు అందులోని ఆరోగ్యకరమైన పశువులను పరీక్షించి వాటి విక్రయాలకు మాత్రమే అనుమతి ఇవ్వాలి. వ్యవసాయానికి మాత్రమే వినియోగించుకునేలా ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. ఆవులు, లేగదూడలను విక్రయాలకు తీసుకురావద్దు. కానీ ఎక్కడా కనీస నిబంధనలు అమలు కావడం లేదు. జిల్లా వ్యాప్తంగా వ్యాపారులు, దళారులు సంతలను ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. రాత్రి సమయంలో పశువులను లారీలలో ఎక్కించి కబేళాలకు తరలిస్తున్నారు.. జిల్లా వ్యాప్తంగా పశువుల క్రయవిక్రయాలు జరిగే ప్రాంతాల్లో ఒక్క అధికారి అందుబాటులో ఉండడం లేదు. సంతకు సంబంధించిన రికార్డులు కూడా అందుబాటులో ఉండడం లేదు.

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఎస్సై పోగుల సురేష్

ఎవరైన పశువులను అక్రమ రవాణా చేస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది. ఇలా తరుచుగా అక్రమంగా పశువులు రవాణా చేస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తామన్నారు. ఎవరైన పశువులను రవా ణా చేసే ముందు పశు వైద్యాధికారితో అనుమతి తీసుకొని యానిమల్ యాక్ట్ నిబంధనల ప్రకారం రవాణా చేయలన్నారు. పశువుల రవాణా చేసే సమయంలో ఏ రైతు వద్ద ఎక్కడ కొనుగోలు చేసినారు. అక్కడ సంబంధిత గ్రామ పంచాయతీ అనుమతి రశీదులు తప్పని సరిగా చూపించాలని అన్నారు. కేవలం ఆవుల అనే కాదు, ఎద్దులు కూడా నిబంధనలకు లోబడి మాత్రమే రవాణా చేయాలి. పశువులు రవాణా చేసినప్పుడు వాటిని ఇరుకుగా హింసాత్మకంగా గాలి వెలుతురు తగలకుండా రవాణా చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పశువుల అక్రక రవాణా సమాచారం వస్తే పోలీస్టేషన్ ఫోన్- 8712682076 కు సమాచారం అందించాలని సూచించారు. అక్రమ రవాణా నివారణకు పోలీసులకు సహకారించాలని కోరారు.

### గోశాలలోని పశువులు క్షేమమా? అసలు అవి ఉన్నాయా లేవా?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు పలుచోట్ల పట్టుకున్న పశువులను పాల్వంచలోని గోశాలకు పోలీసులు తరలిస్తున్నారు. అవన్నీ ఇప్పుడు క్షేమంగా ఉన్నాయా లేవా అని అధికారులు ఇంతవరకు పట్టించుకున్నటువంటి దాఖలు లేవు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు ఒకసారి గోశాలకు పంపించినటువంటి పశువులన్నీ ఉన్నాయా లేవా ఆరా తీయాలని హిందూ బంధువు ప్రజలు కోరుకుంటూన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో పొదెం వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి- జిల్లా అధ్యక్షులు జి. హరిలాల్

టేకులపల్లి,మార్చి 05, ప్రజాజ్యోతి:
టేకులపల్లి మండలంలోని కుంటల్ల,అందుగులగూడెం,మంగళి తండా,ఎర్రాయిగూడెం పాఠశాలలలో సుమారు 30 సంవత్సరాలుగా ఉ



పాధ్యాయ వృత్తిలో అనేకమంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యనందించి విద్యాబుద్ధులు నేర్పిన కీర్తిశేషులు పొదెం వెంకటేశ్వర్లు సేవలు ఉపాధ్యాయ వృత్తిలో తోటి ఉపాధ్యాయులుగా మరువలేనివని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) టేకులపల్లి మండల అధ్యక్షులు బి.రామరాజు అన్నారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.రామరాజు ఆధ్వర్యంలో బుధవారం సంతాప సభ నిర్వహించారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదెం వెంకటేశ్వర్లు అకాల మరణం మండల విద్యాశాఖకు అదేవిధంగా టిపిటిఎఫ్ కు, వారి కుటుంబానికి తీరని లోటని,వారి కుటుంబంలో వారు లేని లోటును ఎవరు పూడ్చలేరని అన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ను ఇప్పించుటలో టిపిటిఎఫ్ టేకులపల్లి మండల శాఖ, జిల్లా శాఖ సహకరిస్తుందని తెలిపారు . ఈ సంతాప సభలో ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలతో వారి చిత్రపటానికి నివాళు లర్పించి,మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిజి టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు,జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు, టీఎస్ ఏటీఎఫ్ జిల్లా నాయకులు పూనెం బాలరాజు,వెంకటేశ్వర్లు సతీమణి సుజాత,కుటుంబ సభ్యులు చంద్రయ్య, శ్రీనివాస్,ముత్తయ్య, ఉపాధ్యాయులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

మొదటిపేజీ తరువాయి..

మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే

**-రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి**

**-కుత్బుల్లాపూర్ లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన**

కుత్బుల్లాపూర్, మార్చి 05:
రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నేడు నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల, పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..., తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.




కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవిందరావు, డప్పు రామస్వామి, శివపార్వతి, దామెర జగదీష్ గుప్తా, దుర్గారావు, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సత్యనారాయణ, మంజుల రెడ్డి, వెంకట్, బాలరాజు, కావలి మోహన్, శివకుమార్ గౌడ్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967